నవతెలంగాణ
హైదరాబాద్
సోమవారం | జులై 22, 2024 | www.navatelangana.com

సంచారజాతులు, నిరాశ్రయులకు దుస్తులు పంపిణి

నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ మహా నగరంలో రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న సంచారజాతులు, నిరాశ్రయులకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు, చిన్నారులకు ఆటవస్తువులు, వివిధ రకాల తినుబండారాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై.సంజీవ కుమార్, వైస్ ప్రెసి డెంట్ ఓ. పావని సేవ సభ్యులు పాల్గొన్నారు.



రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-ధూల్‌పేట్



రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని కార్వాన్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఉస్మాన్ బిన్ మొహమ్మద్ అల్ హాజ్రీ అన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా గుడిమల్కాపూర్ కూరగాయలు మార్కెట్‌లో గుడిమల్కాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ బిజ్జా దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన పాల్గొని రుణమాఫీ రైతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు. మళ్లీ రుణాలతో పంటలు పండించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జగన్ గౌడ్, కామలాకర్, మాగబుల్, పెర్వేజ్, వినోద్ చోగ్లె, గణేష్, సంతోష్, ప్రవీణ్, సుధాకర్, తిరుపతి, టిల్లు, ఎల్లేష్, వంశీ, చింటూ తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగకు దేవాలయాల వద్ద ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి



- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

బోనాల పండుగకు అమ్మవారి దేవాలయాల వద్ద ఉన్న మట్టి కుప్పలు తొలగించి భక్తులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ పరిధిలోని అమ్మవారి ఆలయాల వద్ద బోనాల పండుగ సందర్భంగా ఉన్న మట్టి కుప్పలు, చెత్త చెదారం తొలగించాలన్నారు. పండుగ ఏర్పాట్లలో భాగంగా డివిజన్ పరిధిలోని అన్ని అమ్మవారి దేవాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నామని చెట్ల కొమ్మల తొలగింపు, పారిశుధ్య పనులు మరే ఇతర సమస్యలున్నా కార్పొరేటర్ కార్యాలయం నెంబర్ 77998 19991కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్స్ ఫార్మా సంస్థ విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పిస్తుంది

- మాస్టర్స్ ఫార్మా డైరెక్టర్ డాక్టర్ దినేష్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

మాస్టర్స్ ఫార్మా సంస్థ విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పిస్తుందని మాస్టర్స్ ఫార్మా డైరెక్టర్ డాక్టర్ దినేష్ కుమార్ అన్నారు. మాస్టర్స్ ఫార్మా వారిచే విద్యార్థులకు మెరుగైన అవకాశాల కోసం నూతన కోర్స్‌ఫార్మా అప్ గ్రేడ్ ను ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ దినేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్స్ ఫార్మా సొల్యూషన్ దిల్సుఖ్ నగర్‌లోని సంస్థ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు వారి లక్ష్యాలను చేరుకునే విధంగా ప్రత్యేక శిక్షణ అందిస్తుందన్నారు. బీఫార్మసీ ఫార్మా విద్యార్థుల ఉద్యోగ ఉన్నత విద్య అవకాశాల కోసం ఫార్మా అప్ గ్రేడ్ అనే నూతన కోర్సును ప్రవేశపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సాయి లైఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ కొండ్రాజి గాజుల పాటి, మాస్టర్స్ ఫార్మా బృందం పాల్గొన్నారు.

వ్యాస పౌర్ణమి సందర్భంగా అన్నదానం

నవతెలంగాణ-ముషీరాబాద్

వ్యాసమహర్షి జన్మదిన సందర్భంగా గురు పౌర్ణమి పురస్కరించుకొని శ్రీనివాస కళ్యాణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీమాన్ శ్రీ శ్రీధర్ గురువు ఆయురారోగ్యాలతో ఎప్పుడు సంతోషంగా వుండాలని శిష్య బృందం ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శుద్ధికట్ల స్వప్న, సంపత్ కుమార్, రాజేంద్ర ప్రసాద్, కుంచారం సంధ్య రాణి (ట్రస్ట్ అధ్యక్షురాలు - సంగారెడ్డి), వరాల శిష్యులందరు పాల్గొన్నారు.

'ప్రభుత్వ బట్టలు కుట్టే టెండర్లను మేరు కులస్తులకు ఇవ్వాలి'

నవతెలంగాణ-హిమాయత్ నగర్



టైలర్ కుల వృత్తిదారులైన మేరు కులస్తులకు ప్రభుత్వ బట్టలు కుట్టే స్కూల్ యూనిఫాం టెండర్లను ఇవ్వాలని తెలంగాణ మేరు సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ రాష్ట్ర చైర్మెన్ మునిగాల రాము, అధ్యక్షులు వెంకట్రాజం మాట్లాడుతూ కుల వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న మేరు కులస్తులను బీసీ-డీ నుండి సవరించి బీసీ-ఏలోకి చేర్చాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మేరు కులస్తులు వ్యవసాయం మీద కాకుండా బట్టలు కుట్టే పని వృత్తి మీదనే ఆధారపడి జీవిస్తున్నారని, కాబట్టి ప్రభుత్వానికి సంబంధించిన బట్టలు కుట్టే టెండర్లను మేరు కులస్తులకు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ స్థాయిల్లో ఉన్న మేరు కులస్తులకు ప్రాధాన్యత కల్పించి నామినేటెడ్ పదవుల్లో అవకాశం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. రజకులకు మాదిరిగానే తమకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘాల జేఏసీ కో-కన్వీనర్లు సింగ్ విష్ణు, మేడిగ సంతోష్, కందుల ఉమాపతి రావు, శ్రీనివాస్, శీలం నగేష్, కొత్త కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-ముషీరాబాద్



ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్‌లోని బదుర్‌పూర్ సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వి శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి విశిష్టత తెలియజేశారు. ప్రతి ఒక్కరు తమ జీవితంలోని గురువులను గౌరవించాలని గురువులు పూజనీయులని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్ యాదవ్, హనుమంతు యాదవ్, విక్రమ్, నేత శ్రీనివాస్, సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, వెంకటేష్, అమిత్ ,నర్సింగ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

సాహితీ పురస్కారాలు ప్రకటించిన శాంతా-వసంతా ట్రస్టు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

శాంతా- వసంతా ట్రస్టు 2024కు గాను సాహితీ పురస్కారాలను ప్రకటించింది. ప్రముఖ రచయిత, కాల మిస్ట్ ఎం.ఎస్. ప్రసాద్‌కు డాక్టర్ వరప్రసాద్ రెడ్డి ఉత్తమ సాహితీవేత్త పురస్కారం, అన్నమయ్య సాహితీ పరిశోధ కులు గంధం బసవ శంకరరావుకు కోడూరు వెంకటరమణారెడ్డి సాహితీ సేవారత్న పురస్కారానికి ఎంపిక చేసినట్లు ట్రస్టు కార్యదర్శి టి. నవీన్ వెల్లడించారు. అబిడ్స్ తిలక్ రోడ్డులోని తెలంగాణ సారస్వత పరిషత్తు హాలులో ఆగస్టు 3న సాయంత్రం ఒక్కొక్క రికి లక్ష రూపాయల నగదు, శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో సన్మానించ నున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మా ఇండ్ల జోలికొస్తే తిరగబడతాం..

- సీపీఐ(ఎం) పాదయాత్ర బృందంతో మూసీ పరిసరబస్తీ వాసులు..
- మాకు సీపీఐ(ఎం) అండ కావాలి..
- చంద్ర కిరణ్, సీతల్ మాత, దేవీ నగర్ బస్తీల్లో సీపీఐ(ఎం) జన చైతన్య పాదయాత్రకు విశేష స్పందన..

నవతెలంగాణ-ధూల్‌పేట్



చెమటోడ్చి పైసా పైసా కూడబెట్టి కట్టుకున్న మా ఇండ్ల జోలికి వస్తే ప్రభుత్వంపై తిరగబడ్తామని మూసీ పరీవాహక బస్తీ వాసులు సీపీఐ(ఎం) జన చైతన్య పాద యాత్ర బృందానికి తెలిపారు. ఆదివారం గోషామహల్ నియోజకవర్గంలోని చంద్ర కిరణ్, సీతాల్ మాత, దేవీ నగర్ తదితర మూసీ పరీవాహక బస్తీల్లో సీపీఐ(ఎం) జన చైతన్య పాదయాత్ర నిర్వహించింది. ఈ సందర్భంగా బస్తీ ల ప్రజల మాట్లాడుతూ.. గత 30, 50 సంవత్సరాలకు పూర్వమే ఈ ప్రాంతంలో పైసా - పైసా కూడబెట్టి జాగలు, ఇండ్ల కొనుక్కుని కూలి నాలి చేసుకొని బ్రతుకుతున్నామన్నారు. మూసీ అభివృద్ధి, విదేశీ పర్యాటకుల సంతోషం కోసం మమ్మల్ని వేరే చోటికి తరలిస్తామంటే ప్రభుత్వంపై తిరగబడతామని హెచ్చరించారు. ఈ ప్రాంతంలో పట్టాలు



ఇచ్చిన విషయం అధికారులకు గుర్తులేదా? అని కొందరు ప్రశ్నించారు. ఈ పాదయాత్రకు నేతృత్వం వహించిన సీపీఐ (ఎం) నాయకులు జి.విఠల్, పి.నాగేశ్వర్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మూసీ పరిసర బస్తీల పేద ప్రజలు చేసే పోరాటానికి సీపీఐ(ఎం) అన్ని విధాల అండదండలు అందిస్తామని చెప్పారు. ప్రభుత్వం పేదల ఇండ్లకు ఆటంకం లేకుండా కూడా అభివృద్ధి చేయవచ్చని ఆదిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ మార్గాలు వేతకాలని సూచించారు. పేదల తిరుగుబాటుకు సీపీఐ(ఎం) మద్దతు ఇవ్వనున్నదని వారు హామీ ఇచ్చారు. బడా కంపెనీల ప్రయోజనాలకు పేదలను బలిపశువును చేస్తే ప్రభుత్వ పీఠలు కదులుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) హైదరబాద్ సౌత్ జిల్లా నాయకులు అబ్దుల్ సత్తార్, మహేష్ దుర్గ ఎం.బాలు, కే.జంగయ్య, పి.శశికళ, స్థానిక కార్యకర్తలు, కే.రాజు, తుపాకి.ఆంజనేయులు, ఎం హన్మంతు, ఎస్.వెంకటేష్, పి.కుర్మయ్య, జి.నరసింహ, జే.యాదయ్య, ఎం.డీ.ఆయూబ్, జి.సంతోష్, బస్తీల ప్రతినిదులు దేవీబాయి, జి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర, వడ్రంగి కుల వృత్తుల సమస్యలను పరిష్కరించాలి

- తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మను మాయ సంఘం నాయకులు

నవతెలంగాణ-ముషీరాబాద్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమ్మర, వడ్రంగి కుల వృత్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మను మాయ సంఘం నాయకుల డిమాండ్ చేశారు. ఆదివారం ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ మను మయ సంఘం ఆధ్వర్యంలో కమ్మరి వడ్రంగి కులవృత్తుల సమస్యల పరిష్కారానికి మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఎంపీ ఈటల రాజేందర్, ఆర్ కృష్ణయ్య, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, విశ్వబ్రాహ్మణ మనుమాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి విష్ణు చారి, కోశాధికారి తాటికొండ శ్రీరాములు చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కొన్ని దశాబ్దాల నుంచి గ్రామీణ ప్రాంతాలలో రైతులకు తోటి గ్రామీణులకు కర్ర కోత మిషన్ త సేవ చేస్తూ జీవనోపాధి సాగిస్తున్న విశ్వబ్రాహ్మణులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి వడ్రంగి కర్రకోత మిషన్లు సీజ్ చేసి గుజరాతీయుల కర్ర కోత మిషన్లను అనుమతి ఇచ్చి గత రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. కమ్మరి, వడ్రంగి పని చేసుకునే మా షాపులకు ఇప్పుడు ప్రభుత్వం 50% ఉచిత కరెంట్ ఇస్తున్నది. దీనిని 100% ఉచిత కరెంట్ ఇవ్వాలని తెలిపారు. ప్రతి చేతివృత్తుల ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల నుండి రూ.25 లక్షల వరకు 25 పైసల వడ్డీకే మిషనరి ముడి సరుకు గురించి ప్రభుత్వ గ్యా రంటీతో ఋణ సౌకర్యం కల్పించాలని కోరారు. విశ్వబ్రహ్మణ కమ్మరి, వడ్రంగి కులానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ భవనల నిర్మాణంలో తలుపులు, దర్వాజలు, కిటికీలు, ఇతర కర్ర వస్తువులు ఇనుప (వెల్డింగ్) పనులను స్థానిక కమ్మరి, వడ్రంగి కులస్తులకే అవకాశం. కల్పించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుందారపు గణేష్ చారి, ఎర్ర పల్లి బాలా చారి, రాష్ట్ర యువజన అధ్యక్షులు గంధ్రోజు బ్రహ్మాచారి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సిద్ధాంతం శ్యామల, ప్రధాన కార్యదర్శి హేమలత, తదితర నాయకులు పాల్గొన్నారు.

'ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలి'



- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఈ నెల 23 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లోపు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై స్పష్టమైన ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నట్లే ఉద్యమకారులకు ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ.10 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని, ఉచిత బస్, ట్రైన్ పాస్, హెల్త్ కార్డు జారీ చేయాలని, నిరుద్యోగ ఉద్యమకారులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, ఉద్యమ జర్నలిస్టులను గుర్తించి, వారికి ఉచితంగా ఇండ్లు కట్టించి, జర్నలిస్టుల కాలనీలను ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 14న నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమానికి సీఎం ఎ.రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫోరం ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొంతం వీరస్వామి, యాదిరెడ్డి, బి. ఇంద్రకుమార్, నాయకులు దయానంద్, భాస్కర్, పోచయ్య, రాంచందర్, కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి



- పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ-ముషీరాబాద్

బడ్జెట్‌లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం విద్యానగర్‌లోని చంద్ర పుల్లారెడ్డి భవన్‌లో పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు పొడపంగి నాగరాజులు హాజరై మాట్లాడుతూ.. ఈనెల 23 నుంచి జరగబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగానికి పెద్దపీట వేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించలేదన్నారు. ఈ బడ్జెట్‌లోనే విద్యారంగానికి 30% నిధులు కేటాయించి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం కాకుండా ఉండాలంటే సరిపడా నిధులు అవసరం ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలపై పర్యవేక్షణ లోపంతో ఫుడ్ పాయిజన్లు, విద్యార్థుల ఆత్మహత్యలు విద్యార్థుల పై లైంగిక దాడులు నిత్యం కొనసాగుతున్నాయి. వీటన్నిటిని పరిష్కరించాలంటే పూర్తిస్థాయిలో ఉపాధ్యాయ ఉన్నతాధికాలను నియమాకాలు జరగాలి ఇవన్నీ కూడా రాష్ట్ర బడ్జెట్ కేటాయింపు పైనే ఆధారపడి ఉంటాయన్నారు. విషయాలన్నిటిని పరిగణలోకి తీసుకొని విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించి విద్యార్థి యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. ప్రణయ్, మంద నవీన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తీగల శ్యామ్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు రెండు లక్ష కోట్లు కేటాయించాలి

- 14 బీసీ సంఘాల సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ

నవతెలంగాణ-ముషీరాబాద్



కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు రెండు లక్షల కోట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం విద్యానగర్ బీసీ భవన్‌లో 14 బీసీ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ ద్వారా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించకుండా అన్యాయం చేస్తుందన్నారు. ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్ 45 లక్షల 90వేల కోట్లు కేటాయిస్తే బీసీలకు 2వేల కోట్లు కేటాయిస్తే ఏ మూలకు సరిపోతుందని ప్రశ్నించారు. మండల కమిషన్ సిఫార్సుల ప్రకారం కేంద్ర ఉద్యోగాలలో విద్యాసంస్థలలో రిజర్వేషన్లు అమలు చేయడం ప్రారంభించి 30 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఇప్పటివరకు స్కాలర్ షిప్‌లు - ఫీజులరియంబర్స్‌మెంట్ స్కీములు ప్రారంభించడం లేదన్నారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్కీములకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడం లేదు. రాజ్యాంగంలోని ప్రొవిజన్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే విద్యార్థుల స్కాలర్ షిప్ - హాస్టల్ పథకాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి గ్రాంటు ఇవ్వాల్సిందన్నారు. కేంద్రంలో బీసీలకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్, ఫీజుల రియంబర్స్ మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలని రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వాలన్నారు. జాతీయ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణాలకు విధించిన షరతులను ఎత్తివేయాలని బీసీ కార్పొరేషన్ బడ్జెట్ ఏటా 50 వేల కోట్లు కేటాయించి ప్రతి కుటుంబానికి 10 లక్షల నుంచి 50 లక్షల వరకు 80 శాతం సబ్సిడితో రుణాలు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 14 లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ, ఎర్ర సత్యనారాయణ, రాజేందర్, అనంతయ్య, నందగోపాల్, వేముల రామకృష్ణ, పగిళ్ళ సతీష్, రవీందర్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

'వృత్తులు వేరైనా..బీసీల నెత్తురు ఒకటే'

- ఆగస్టు 7న ఛలో అమృత్ సర్
- అఖిల భారత జాతీయ ఓబీసీ 9వ మహా సభను విజయవంతం చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



వృత్తులు వేరైనా బీసీల నెత్తురు ఒకటేనని, దేశ వ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని విస్తరింపజేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.అఖిల భారత జాతీయ ఓబీసీ 9వ మహా సభ ఆగస్టు 7వ తేదీన పంజాబ్ రాష్ట్రంలోని అమృత్ సర్, గురు నానక్ దేవ్ యూనివర్సిటీలోని ద గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ హాల్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఈ మహా సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహా సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ మహా సభ విజయవంతం చేయడం కోసం తెలుగు రాష్ట్రాల్లోని బీసీలే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ఓబీసీలు పాల్గొంటారని, అలాగే ఈ మహా సభలో కేంద్ర మంత్రులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఓబీసీ నాయకులు హాజరవుతారని తెలిపారు. 1992లో ఆగస్టు 7వ తేదీన దేశవ్యాప్తంగా బీపీ మండల్ కమిషన్ సిఫార్సులు అమలు ప్రారంభమైన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ మహా సభ నిర్వహిస్తున్నామన్నారు. మండల్ కమిషన్ 42 సిఫార్సులు ఓబీసీలకు అమలు చేయాలని సూచించిందని, కానీ కేంద్ర ప్రభుత్వం రెండు సిఫార్సులు అమలు చేసి చేతులు దులుపుకుందని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే కులగణనలో బీసీ కులగణన చేపట్టాలని, చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని, దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు కేంద్రంలో ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వాలని, విద్యా ఉద్యోగ రంగాలలో క్రీమిలేయర్ ను ఎత్తివేయాలని, దేశ జనాభాలో 60 శాతం మంది ఓబీసీలు ఉంటే కేంద్రం కేవలం 27 శాతం రిజర్వేషన్లు అమలు చేసి అన్యాయం చేస్తుందని, మేమెంతో మాకంతా రిజర్వేషన్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రైవేటు రంగంలో న్యాయమూర్తుల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, అన్ని రంగాలల్లో బీసీలకు రాజ్యాధికారంలో వాటా కల్పించాలని కోరారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఓబీసీకి చెందినప్పటికి బీసీలకు అనుకూలంగా ఒక డిమాండ్ కూడా అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్ గౌడ్, విక్రమ్ గౌడ్, భాస్కర్ మేరు, మణి మంజరి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

ఈ పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో పెళ్లి చేయొచ్చు..



నవతెలంగాణ-ధూల్‌పేట్

పెళ్లి ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయి.. ఎంతో ఖరీదైపోతున్నాయి. మనదేశంలో చదువు కంటే కూడా పెళ్లి కోస మే ఎక్కువ ఖర్చుపెడుతున్నారు. ఇంతకు మించిన అజ్ఞానం మరొకటి ఉండదు మరి. 2022- 23 ఏడాదిలో దేశంలో జరిగిన వివాహాలకు 4.72 ట్రిలియన్ డాలర్ల ఖర్చు అయినట్లు ఓ అంచనా. అది కాస్త 2023-24 ఏడాదికి వచ్చేసరికి 5.52 ట్రిలియన్లకు పెరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. ముస్లిమ్ సామాజిక వర్గంలో అయితే పెళ్లి తంతు ఎన్నో అనర్థాలకు కారణమవుతోంది. వివాహాలకు మాత్రం వధువు కుటుంబంపైనే ఎక్కువ భారం పడుతోంది. హైదరాబాద్ సిటీలో ముస్లిమ్ వివాహ వేడుకల్లో సంస్కరణలు చేపట్టేందుకు ఉలమాలు ముందడుగు వేశారు. ప్రవక్త సాంప్రదాయిక పద్ధతిలో వివాహాలను జరిపిస్తే ఖర్చు తగ్గించుకోవచ్చని ఉలమాలు చెబుతున్నారు. 'మస్నూన్ నికాహ్ తహ్రీక్' పేరుతో ఉద్యమాన్ని చేపట్టారు. ఈ మేరకు ఆదివారం పాతబస్తీ చార్మినార్ సమీపంలోని గుల్జార్ ఫంక్షన్ హాల్‌లో ఉలమాలు సమావేశమయ్యారు. పెళ్లి, వలీమా వేడుకల పేరుతో జరుగుతున్న వృథా ఖర్చుకు అడ్డుకట్ట వేసేందుకు ఉలమాలు పలు తీర్మానాలు చేశారు. 'అత్యంత తక్కువ ఖర్చుతో కూడిన వివాహమే శుభవంతమైనది' అన్న ముహమ్మద్ ప్రవక్త ప్రవచమే ప్రేరణగా ముస్లిములు తమ పిల్లల పెళ్లిళ్ల జరిపించాలని జమాఅతె ఇస్లామీహింద్ తెలంగాణ ఉపాధ్యక్షులు హాఫిజ్ రషాదుద్దీన్ అన్నారు. పెళ్లి వేడుకల్లో బ్యాండు బాజాలు, బాణాసంచా కాల్పులు, వీడియోగ్రఫీ, ఖరీదైన వేదికలు లేకుండా తక్కువ ఖర్చుతో పెళ్లిళ్ల జరిపించాలని ఉలమాలు తీర్మానించారు. ఈ సమావేశంలో ముస్లిమ్ పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు మౌలానా ఖాలిద్ సైఫుల్లా రహ్మానీ, మౌలా నా జాఫర్ పాషా సానీ, హాఫిజ్ రషాదుద్దీన్, ఎంపీజే స్టేట్ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ ఉస్మాన్ ఈ ఉద్యమానికి కన్వీనర్ గా వ్యవహరించారు.

మహంకాళి ఆలయం టెంపుల్‌లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ చీఫ్ అడ్వైజర్ కే.దుర్గ ప్రసాద్ రెడ్డి, చైర్మెన్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు శంకర్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, సభ్యులు గడ్డం శ్రీధర్ గౌడ్, చెంగలి సుధాకర్, కోటం అనిల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



ఘనంగా బోనాలు..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఉస్మాన్ గంజ్ లోని అమ్మవారికి బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ కిషోర్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ వి.మహేందర్ కుమార్, టి. రూపేష్ కుమార్, జి.యాదగిరి, తెలంగాణ శేఖర్ చారి, మురళి గుప్తా, తరుణ్ గుప్తా గురునాథ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా బోనాలు...

అఫ్జల్ గంజ్‌లోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ డాక్టర్ రియాజ్, డైరెక్టర్ ఏవిఎన్ రాజు. గెజిటెడ్ గ్రంథా పాలకులు పీజీవి రాణి, అపర్ణ , గ్రంథాలయ యూనిట్ అధ్యక్షుడు కేసరి హనుమాన్, రాకేష్ ,ధర్మేందర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

2

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

సోమవారం | జులై 22, 2024 | www.navatelangana.com



ఉజ్జయిని మహంకాళి దేవాలయానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ కార్యదర్శి కోట నీలమ నవతెలంగాణ-బేగంపేట

భార్యపై అనుమానంతో హత్య



● భార్య, కుమారైను చంపి భర్త సూసైడ్

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓవ్యక్తి తన భార్య, 10నెలల పాపను హత్య చేసి ఆపై తాను ఆత్మహత్య చేస్తున్న చేసుకున్నాడు. ఈవిషాద ఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. తన భార్య స్వప్నపై ఉన్న అనుమానంతో ఆమెను హతమార్చినట్లు పోలీసులు భావిస్తున్నారు. నిన్న రాత్రి సమయంలో భార్య స్వప్న, చిన్నారి నక్షత్రను గొంతు నులిమి చంపిన అనంతరం సుచిత్ర రైల్వే ట్రాక్ పై గణేష్ ఆత్మహత్యకు పాల్పడ్డట్లు బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణ తెలిపారు. ఘటనస్థలికి చేరుకున్న బోయిన్‌పల్లి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. గణేష్ కుటుంబం గత మూడు సంవత్సరాలుగా బోయిన్ పల్లి ఆర్య సమాజ వద్ద నివాసం ఉంటున్నారు. అతను వృత్తి రీత్యా ఆటో డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవ, అనుమానంతో ఈ ఘటన జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి చెందటంతో ఒక్కసారిగా విషాదచాయాలు అలుముకున్నాయి.

బహుజన రాజ్యాధికారం ఆజాద్ సమాజ్ పార్టీతోనే సాధ్యం

● బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివకుమార్



నవతెలంగాణ-ఓయూ

బహుజన రాజ్యాధికారం ఆజాద్ సమాజ్ పార్టీతోనే సాధ్యమని బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివకుమార్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో భీమ్ ఆర్మీ స్టూడెంట్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భీమ్ ఆర్మీ 9వ, ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భీమ్ ఆర్మీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివకుమార్ మాట్లాడుతూ.. సామజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను నిర్మూలించి సమానత్వ సమాజంనీ సాధించటమే భీమ్ ఆర్మీ లక్ష్యమని దానితో పాటు పూలే, అంబేద్కర్, కాన్షిరాం ఆశయల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో భీమ్ ఆర్మీ యూత్ వింగ్ ప్రెసిడెంట్ శేఖర్, ఎర్ర సురేందర్,ప్రశాంత్,వంగూరి ప్రభాకర్, మోలుగురి మహేందర్, చుక్క విశాల్ పాల్గొన్నారు.

సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



గురు పౌర్ణమి పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ప్రత్యేక జయ నగర్ సాయి బాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ వారు గురు పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలకు పాల్గొన్నారు. నగర్‌లోని దేవాలయంలో సాయిబాబా భక్తులతో కిటికీటలాడింది.. స్థానికులే కాకుండా పలువు రాజకీయ పార్టీ నాయకులు కూడా పాల్గొని పూజలు చేశారు.

శ్రీనివాస్ నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ సామల హేమ



నవతెలంగాణ-ఓయూ

రాత్రి కురిసిన భారీ వర్షాలకు శ్రీనివాస్ నగర్ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఆఫీస్ పక్కన భారీ చెట్టు పడిపోయింది విషయం తెలుసుకున్న కార్పొరేటర్ సామల హేమ సంఘటన స్థలానికి చేరుకుని డిఆర్ఎఫ్‌టింకు సమాచారం ఇచ్చి దగ్గర ఉండి అధికారులతో కలిసి చెట్టును తొలగించే వరకు ఉన్నారు. విరిగి పోయే పరిస్థితుల్లో ఉన్న చెట్లను గుర్తించి స్థానికులు మా దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎఫ్ టీమ్ సభ్యులు బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు పాల్గొన్నారు.

బోనాల పండుగలో ఆదం సంతోష్



నవతెలంగాణ-ఓయూ

ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా సికింద్రాబాద్ అడ్డగుట్టలో లంబాడీస్ వారి ఆరాధ్య దైవమైనటువంటి అమ్మవారి ఆలయంలో ఆదం సంతోష్ కుమార్ ప్రత్యేక పూజాలు నిర్వహించారు. సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్, రాష్ట్ర టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సందీప్ రాజ్, ఆలయ కమిటీ వారికి స్వాగతం పలికి సత్కరించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు శ్రీరామ్ నాయక్ వారితో పాటు అడ్డగుట్ట డివిజన్ మాజీ అధ్యక్షులు డివిజన్ ఇన్‌చార్జి గంట రాజు సాగర్ భూపతి హరి, అనంత కృష్ణారావు, లీగల్ నవీన్, పాల్గొన్నారు.

వైభవంగా మహంకాళి బోనాలు











- వర్షంలోనూ అమ్మవారి దర్శనానికి క్యూ కట్టిన జనం
- మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రముఖులు, భక్తులు
- భక్తజనంతో కళకళలాడిన ఆలయ పరిసర ప్రాంతాలు
- తొలిబోనం సమర్పించిన మంత్రి పొన్నం

నవతెలంగాణ-సిటీబ్యూరోబేగంపేట

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. మహిళల బోనాలు, పోతురాజుల విన్యాసాలు, అమ్మవారికి బోనం, భక్తుల కోలాహలం నడుమ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం మూడున్నరకు అమ్మవారికి తొలి పూజ నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు తొలి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత అమ్మవారి దర్శనం కోసం సాధారణ భక్తులకు అనుమతిచ్చారు. వేలాది మంది భక్తులు అమ్మవారికి బోనాలు, సాక, తొట్టెలు సమర్పించి మొక్కులు సమర్పించుకున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు బోనాలతో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళల కోలాటాలు, శివసత్తుల పూనకాలు, భక్తిభావం పరవశించగా అమ్మవారు ఆవహించి ఊగిపోయే భక్తులు, డప్పుల ధరువులు, యువతీ, యువకుల నృత్యాల కోలాహలు, ఆనందోత్సవాల మధ్య అమ్మవారి బోనం, సాక సమర్పించేందుకు వచ్చే భక్త జనసందోహంతో సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర అత్యంత వైభవంగా సాగింది. అమ్మవారి దర్శనం కోసం వేలాది మంది భక్తులు తరలిరావడంతో పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. అర్ధరాత్రి వరకు సందడి వాతావరణం కనిపించింది. వర్షం పలుమార్లు ఇబ్బంది పెట్టినప్పటికి భక్తుల రద్దీ మాత్రం ఎక్కడ తగ్గలేదు. రెండు రోజులుగా వరుసగా వర్షం పడుతున్న విషయం తెలిసి నప్పటికీ ఆ మేరకు అధికారులు ఏర్పాట్లు చేయలేకపో యారు. ఫలితంగా వందలాది మంది భక్తులు ఇబ్బంది పడ్డారు. వాస్తవానికి ఉదయం నుంచే భక్తులు క్యూ కట్టారు. దీంతో స్థానిక వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు క్యూలో ఉన్న భక్తులకు తాగునీరు, పూలిహోర వంటి అందించారు. భక్తులు ఒపిగ్గా లైన్‌లో ఉండి మహంకాళి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అమ్మవారిని దర్శించుకునే భక్తుల కోసం ఏడు క్యూలైన్లను అధికారులు ఏర్పాటు చేశారు. బోనాల పండుగ నేపథ్యంలో టీఎస్ఆర్టీసీ భక్తుల సౌకర్యం కోసం నగరంలో వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడిపింది. పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రాజకీయ నాయకులు, ఇతర ప్రముఖులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో అక్కడక్కడ అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పొన్నం దంపతులు తొలిబోనం

ఆషాఢ బోనాల సందర్భంగా రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి తొలిబోనం సమర్పించారు. ఆదివారం ఉదయం 3.30గంటలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి ఆలయం వద్దకు చేరుకోగా, ఆలయ అధికారులు, వేద పండితులు పూర్ణకుంభం, మేళతాళాలతో స్వాగతం పలికారు. అమ్మవారికి బోనం, పట్టు వస్త్రాలు, కుటుంబ సభ్యులతో సమర్పించి.. ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమ, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంత రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ బాలాజీ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఎలాంటి ఆటంకం కలగకుండా ఏర్పాట్లు..

అనంతరం మీడియా పాయింట్ వద్ద మంత్రి పొన్నం మాట్లాడారు. హైదరాబాద్ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ ఆషాడ మాస బోనాలని, బోనాల ఉత్సవాలను ప్రజల సహకారంతో విజయవంతం చేయాలని కోరారు. ఈ మహా జాతరలో ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం నుంచి అన్ని చర్యలు తీసుకున్నామ న్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అమ్మవారిని దర్శించుకుని అక్కడే ఉండి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సీతక్క

పంచాయత్‌రాజ్ శాఖ మంత్రి సీతక్క మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది మంత్రిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి .. పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తాను మహంకాళి అమ్మవారి ఆలయానికి రావడం, అమ్మవారిని దర్శించుకోవడం ఇదే తొలిసారి అని తెలిపారు.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : మంత్రి కిషన్ రెడ్డి

కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కుటుంబ సమేతంగా వచ్చి మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మంగళవాయిద్యాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు చెప్పారు.

భక్తుల కోసం ఏడు క్యూలైన్లు..

భక్తులకోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లలో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకు న్నారు. భక్తుల రద్దీ ఏర్పడకుండా ఎప్పటికప్పుడు క్యూలైన్లను క్లియర్ చేశారు. ఒకవైపు వీఐపీలు వస్తున్నప్పటికీ వారి దర్శనంతో పాటు సాధారణ భక్తుల దర్శనాలనూ కొనసాగించారు.

శివసత్తుల కోసం ప్రత్యేక టైమ్..

ఆలయానికి వచ్చే శివసత్తులు(శివశక్తులు) బోనాలు సమర్పించేందుకు వారికి ఆలయ నిర్వాహకులు ప్రత్యేక సమయాన్ని కేటాయించారు. మధ్యాహ్నం 1.30గంటల నుంచి 4గంటల వరకు వారికి ఆలయ ప్రధాన ద్వారం నుంచి నేరుగా ప్రవేశం కల్పించారు.

నేడు రంగం.. ఆలయ ఈవో మనోహర్ రెడ్డి

అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయ ఈవో మనోహర్ రెడ్డి చెప్పారు. నేడు బోనాల సమర్పణ, ఉదయం రంగం కార్యక్రమం ఉంటుందని ఆయన చెప్పారు. సాయంత్రం పలహారపు బండ్లు, తొట్టెల ఊరేగింపు పోతరాజుల నృత్యాలు బలిగంప అంబారీపై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ ఈవో మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.



రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం



● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయమని, ప్రజా బలంతో గెలుపొందిన ప్రభుత్వం ప్రజా పాలనతో ముందుకు సాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి ప్రపంచ చరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయనటు వంటి సాహసం చేసి రెండు లక్షల రుణమాఫీ చేసి చారిత్రాత్మక నిర్ణయానికి నాంది పలికిందన్నారు. తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా మువ్వ విజయ్ బాబు ఆదివారం బంజారాహిల్స్ రోడ్ నంబర్13 లోని సంస్థ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం లంకపల్లికి చెం న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మువ్వా విజయ్‌బాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలోశ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి విజయ్ బాబును ప్రత్యేకంగా అభినందించారు. టీజీసీఐ, చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయ్ బాబుకు నాయకులు, కుటుంబ సభ్యులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-కంటోన్మెంట్



అనారోగ్యంతో బాధపడుతున్న మారేడ్పల్లి నివాసి విగ్నేష్‌కు కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకునేందుకు నిమిత్తం ఆర్థిక సోమత లేకపోవడంతో ఎమ్మెల్యే గణేష్‌ను కలిశారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి రవాణా శాఖ మంత్రి జిల్లా ఇన్‌చార్జి పొన్నం ప్రభాకర్‌ను కలిసి చెక్కు మంజూరు చేయించారు. ఈ మేరకు బాధితుడు విగ్నేష్‌కు క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

కార్టూన్ ఎన్నో కథలను తెలిపే శాస్త్రం

● మీడియా అకాడమీ చైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్



కార్టూన్ వ్యవస్థ అంతరించిపోయే దశలో ఉందని, దానిని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కార్టూనిస్టు శేఖర్ మెమోరియల్ అవార్డు ప్రధానోత్సవ సభ సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రఘు అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ టుడే ఎడిటోరియల్ కార్టూనిస్టు పి.నర్సింకు కార్టూనిస్టు శేఖర్ మెమోరియల్ అవార్డును అందజేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగులు, జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు ప్రయివేట్ ఆస్పత్రిలో పని చేయడం లేదన్నారు. హెల్త్‌కార్డు విషయంలో కార్యాచరణ రూపొందిస్తున్నామని, 1/3 వంతు జర్నలిస్టులు చెల్లిస్తే, 2/3 వంతు ప్రభుత్వం చెల్లిస్తుందని, తద్వారా అన్ని ఆస్పత్రిల్లో చికిత్సలు తీసుకునే వీలుంటుందన్నారు. ప్రతికా రంగంలో ప్రూఫ్ రీడర్స్ వ్యవస్థ అంతరించిపోయిందని, నేడు కార్టూనిస్టుల పరిస్థితి అలాగే ఉందన్నారు. రాష్ట్రంలో 24వేల అక్రిడిటేషన్లు ఉన్నాయని, ఒక్క హైదరాబాద్‌లోనే 3,500 అక్రిడిటేషన్లు ఉన్నాయన్నాయని, అక్రిడిటేషన్లకు గౌరవం పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని, అర్హులైన వారికే అందజేస్తామన్నారు. నవతెలంగాణ పూర్వ సంపాదకులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన కార్టూనిస్టు శేఖర్ అని, నర్సిం కూడా అదే కోవకు చెందిన కార్టూనిస్టుఅని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవి, జర్నలిస్టు ప్రసేన్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య సభ్యురాలు విమలక్క. తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు చలకాని వెంకట్ యాదవ్, సాక్షి కార్టూనిస్టు శంకర్, చిత్రకారులు కూరెళ్ల శ్రీనివాస్, చంద్రకళా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యా లోపం దేశానికి పెను ప్రమాదం



● విద్యావేత్త కొసరాజు ప్రసాద్ ఆవేదన

నవతెలంగాణ-బంజారా హిల్స్

దేశంలో నానాటికి విద్యలో నాణ్యత లోపిస్తుందని విద్య విధానంతో పెను ప్రమాదం చోటు చేసుకోనుందని విద్యావేత్త ఉపాధ్యాయుడు కొసరాజు ప్రసాదు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉన్నత చదువులు పూర్తి చేసిన విద్యార్థులు సైతం కనీస పరిజ్ఞానం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాషలో తప్పులు లేకుండా ఒక్క పదాన్ని కూడా రాయలేని దుస్థితిలో విద్యా విధానం ఉండటం ఆందోళన కలిగిస్తుందన్నారు. జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న సర్వేలు భయంకరమైన నిజాలను వెల్లడిస్తున్నాయన్నారు. మానవుని ఉన్నతికి ఉపయోగపడాల్సిన విద్య కేవలం వ్యాపారమయంగా మారిందని తల్లిదండ్రులు పిల్లలు పాఠశాలకు వెళ్తే చాలు అనే దుస్థితిలో ఉన్నారే తప్ప అక్కడ వారు ఏమి నేర్చుకుంటున్నారనేది పరీక్షించే సమయం వారికి ఉండడం లేదని అన్నారు. పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రయత్నిస్తే తక్కువ మార్కులు వచ్చాయంటూ ఆ బడిని మాన్పించి మరొక పాఠశాలకు పంపుతున్నారే తప్ప అసలు సూత్రధారి ఎవరూ అనేది చూడడం లేదు. ఇంత హీనమైన పరిస్థితిలో ఉన్న విద్యా విధానాన్ని తక్షణమే ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు స్పందించకుంటే తల్లిదండ్రులే తమ బిడ్డల భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దేందుకు నడుము బిగించాలని విజ్ఞప్తి చేశారు. నాణ్యమైన విద్య నైపుణ్యాలు కలిగిన యువకులతోనే దేశం అభివృద్ధి సాధిస్తుందని తప్ప కోటాను కోట్ల జనాభా పెరిగినంత మాత్రాన దేశం అభివృద్ధిలో ముందుకు సాగదని తెలిపారు.

అందాల తరంగాలు వయ్యారాల వెల్లువలు

● కనువిందు చేసిన మిస్ యూనివర్స్ స్టేట్ గ్రాండ్ ఫినాలే 2024



నవతెలంగాణ-బంజారా హిల్స్

హైదరాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలో విన్ ఫ్లోరాలో జరిగిన మిస్ యూనివర్స్-ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక స్టేట్ 1వ ఎడిషన్ గ్రాండ్ ఫినాలేలో అందాల ముద్దుగుమ్మలు వయ్యారాల నడకలలో హొయలొలికించారు. ఉత్సాహభరితమైన యువతులు, కార్పొరేట్ ఉద్యోగులు, ఫ్యాషన్ మోడల్‌లు ఒకరిని మించి మరొకరు తమ అంద చందాలతో అందరి మదిని దోచే విధంగా.. విభిన్న కాస్ట్యూమ్స్‌లో వయ్యారి నడకలతో అదరహో అనిపించారు. బ్యూటీ, ఫ్యాషన్ పరిశ్రమకు చెందిన ప్రముఖులు విజేతలను ఎంపిక చేశారు. జ్యూరీలో మిస్ యూనివర్స్ స్టేట్ డైరెక్టర్ ప్రాచీ నాగ్‌పాల్, సెలబ్రిటీ డెంటిస్ట్ డాక్టర్ నిదా ఖతీబ్, మిస్టర్ గ్లోబల్ 2023 జాసన్ డైలాన్, ఫ్యాషన్ డిజైనర్ అంజలి ఝా, ఫౌండర్ చుర్రోల్టో నీహర్ బిసాబతేని ఫైనలిస్ట్ విజేతలను ఎంపిక చేసింది. టైటిల్ క్రౌన్‌ను గెలుచుకోవడంతో పాటు, విజేత, రన్నర్స్-అప్, బెస్ట్ స్మైల్, బెస్ట్ అటైర్ టైటిల్స్‌తో విజేతలను సత్కరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల నుండి 96 మంది పోటీల్లో ఆసక్తి చూపించగా, వీరిలో ఒక్కో రాష్ట్రం నుండి 7 గురి చొప్పను 21 పోటీదారులను షార్ట్ లిస్ట్ చేయగా, వారిలో ఒక్కో రాష్ట్రం నుండి నుండి మిస్ యూనివర్స్ స్టేట్ విన్నర్, ఇద్దరు రన్నప్లను ఈ గ్రాండ్ ఫినాలే ప్రకటించింది.

గోశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజాసింగ్

నవతెలంగాణ-ధూల్‌పేట్



గోశాలను నిర్మించి గో సంరక్షణకు కృషి చేస్తూ ఇతర సేవ సంక్షేమ కార్యక్రమంలో ఆర్య వైశ్యులు ఎప్పుడు ముందుంటారని గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే టీ.రాజా సింగ్ అన్నారు. హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నరేష్ గుప్త, ప్రధాన కార్యదర్శి నాగార్జున అలేగందుల, కోశాధికారి ఉదయ భాస్కర్, సరాబుల ఆధ్వర్యంలో రహింపురలోని బాబా గోవింద్ దాస్ మఠలో నూతనంగా ఏర్పాటు చేసిన షెడ్డును ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గో సంరక్షణ అభివృద్ధికి యూత్ అసోసియేషన్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ఉపాధ్య క్షులు మాడిసెట్టి సదానంద గుప్త, అధ్యక్షులు నరేష్ గుప్త, సుధాకర్ గుప్త, సంఘ సేవకులు మహనాత్ మాణిక్, ప్రాజెక్టుల చైర్మన్ దేవేందర్ సముద్రాల, ప్రాజెక్ట్ చైర్మన్ లు, సలహాదారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
సోమవారం | జూలై 22, 2024 | www.navatelangana.com

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన పలువురు ఇటీవల సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాగా వారికి మంజూరైన చెక్కులను ఆదివారం బీఆర్ఎస్ జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు కోరుపత్తి రామకృష్ణ, మాజీ వార్డు సభ్యురాలు నవనీత లబ్దిదారులకు అందజేశారు. డి.లక్ష్మి రూ.15 వేలు, తలారి లక్ష్మి రూ.24వేలు, మురుగని మల్లేష్ రూ.22వేల500, కోరుపర్తి వాణి రూ.16వేల500, ముదుగొండ శ్రీనివాస్ రూ.30 వేలు, తుడుం నర్సింహ రూ.41వేలు 500 విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు.

కరాటేతో శారీరక, మానసిక దారుఢ్యం : ఏసీపీ



నవతెలంగాణ-మేడ్చల్

కరాటే సాధనతో శారీరక, మానసిక దారుఢ్యం కలుగుతుందని మేడ్చల్ జోన్ ఏసీపీ బి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్‌లో యూనివర్సల్ 369 షోటో కాన్ కరాటే వారి ఆధ్వర్యంలో 72 మంది విద్యార్థిని విద్యార్థుల కు శనివారం రాత్రి కలర్ బెల్ట్స్, బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ లను అందజేశారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ ఆత్మరక్షణకు కరాటే మంచి సాధనమని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ చిన్నారులకు కరాటే శిక్షణను ఇప్పించాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించి మన రాష్ట్రానికి, మేడ్చల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కరాటే శిక్షకులు గడ్డం సాయికుమార్, కేఎల్ఆర్ వెంచర్ ప్రెసిడెంట్ నరేందర్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాదిగ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



- జాతి అభివృద్ధికి కృషి చేస్తా
- నూతన అధ్యక్షుడు మంద ఆనంద్

నవతెలంగాణ - జవహర్‌నగర్

అంబేద్కర్ నగర్ మాదిగ సంఘం అధ్యక్షుడిగా మంద ఆనంద్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం అంబేద్కర్ నగర్‌లోని బాబు జగ్జీవన్ రామ్ కమిటీ హాల్లో బాబు జగ్జీవన్ రామ్ కమిటీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ కుల పెద్దలు పాల్గొని నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మంద ఆనంద్, గౌరవ అధ్యక్షుడిగా ముక్క నర్సింహా (పెద్ద), పెరిక కనకయ్య, మాడుగుల విజయ్, కొంపల్లి వెంకట నర్సయ్య, మేడ స్వామి, కమిటీ సభ్యులుగా ఎర్ర రాము, గడిపే సునీల్, గున్న సంధ్య, మేడ అశోక్, చింత అరుణ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ అంబేద్కర్ నగర్‌లోని వైకుంఠధామం, కుల సంఘానికి సంబంధించిన ప్రతి విషయంలో ఈ రోజు నుండి కమిటీదే తుది నిర్ణయమని తెలిపారు. కొన్ని కారణాల రీత్యా వైకుంఠధామంలో పనిచేస్తున్న సిబ్బందిని తొలగించామని, కొత్త సిబ్బందిని త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. మాదిగ జాతి అభివృద్ధి కొరకు కమిటీ శాయ శక్తుల పనిచేస్తుందన్నారు.

విహాన్ కుటుంబానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి



- డబుల్ బెడ్ రూమ్, మున్సిపల్‌లో ఉద్యోగం కల్పించాలి
- ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియా అందేలా చూడాలి
- ప్రజా సంఘాల సమస్యల సాధన కమిటీ డిమాండ్

నవ తెలంగాణ - జవహర్ నగర్

వీధి కుక్కల దాడిలో మృతి చెందిన బాలుడు విహాన్ కుటుంబానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రజా సంఘాల సమస్యల సాధన కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. బాలాజీనగర్ వికలాంగుల కాలనీ మగ్దుమ్ భవన్ లో కార్మిక మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు షేక్ మస్తాన్‌బీ అధ్యక్షతన ప్రజా సంఘాల సమస్యల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ.. విహాన్ తల్లిదండ్రులను ఆదుకోవడంలో స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, పాలకవర్గం చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని దుయ్యబట్టారు. మేయర్, కమిషనర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. బాధిత కుటుంబానికి డబుల్ బెడ్ రూం, లేదా ఆదర్శ నగర్ కాలనీలోనే ప్లాటు, మున్సిపల్ ఆఫీసులో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ రెండు హామీలను అమలు జరిగేలా చూడాలని కోరారు. ప్రభుత్వం నుంచి తగిన ఎక్స్ గ్రేషియా అందేలా ఒత్తిడి తేవాలని కోరారు. లేనియెడల ప్రజా సంఘాల సమస్యల సాధన కమిటీ భవిష్యత్తులో పై డిమాండ్ల పరిష్కారానికి ఆందోళన నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ దర్శనం యాదగిరి, సీపీఐ(ఎం) శివన్నారాయణ, ప్రవీణ్ కుమార్, శివబాబు, షేక్ మీరా, షేక్ షావలి, మల్లేష్, ఆదర్శ నగర్ ప్రెసిడెంట్ కిశోర్, విహాన్ తల్లిదండ్రులు భరత్ కుమార్, వెంకట లక్ష్మి, వారి బంధు మిత్రులు నర్సింహ్మాచారి, సాయి కిరణ్ చారి, చిట్టి, సుకన్య ప్రసాద్ ఉన్నారు.

మహనీయులకు జ్ఞానమాల సమర్పణ



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల పరిధిలోని జమ్మిగడ్డ ప్రాంతంలోని బీజేఆర్ కాలనీలో జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు సమర్పించే జ్ఞానమాల కార్యక్రమం 112వ వారానికి చేరింది. ఈ ఆదివారం జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, సభ్యులు ఎస్.ఏ రహీం, నర్సింహ్మ చారి, అనిల్ కుమార్, జాషువా రాములు, వెంకటయ్య, నాగేష్, సాయిలు, మెకానిక్ కొండల్, నాగరాజు, ఇస్తారి తదితరులు మహనీయులకు జ్ఞానమాల సమర్పించారు.

గురు పౌర్ణమి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుదాస్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్, ఐడీఏ మౌలాలిలోని షిరిడీ సాయిబాబా దేవాలయంలో షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పౌర్ణమి ఉత్సవాల్లో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొని బాబాను దర్శించుకున్నారు. అనంతరం షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువులు కే. కుమార్, కె. జయరామలక్ష్మిలను సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ అధ్యక్షులు కే.నాథంచారి, జనరల్ సెక్రెటరీ రాజారావు, ట్రెజరర్ వీరభద్ర రావు, కాలనీ అధ్యక్షులు శ్రీపతి, దేవరకొండ శ్రీనివాస రావు, రమాదేవి, సురేష్ గౌడ్, విజయలక్ష్మి, సూర్య ప్రకాష్, సత్యనారాయణ, సత్యనారాయణరాజు, పొలస రమేష్, బాబు, నాగయ్య, వెంకటరమణ, అడ్వైజర్ బేతి పాండు, చారి తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల సందర్భంగా అమ్మవారిని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.

-నవతెలంగాణ,కాప్రా

భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి



- మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

నవతెలంగాణ-జవహర్‌నగర్

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల పట్ల అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున, వరదల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ అధికారులు జారీ చేసే హెచ్చరికలను పాటిస్తూ ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అవసరమైన పరిసరాల పరిశుభ్రత శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా , తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు వెళ్ళేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

బోనం తెలంగాణ సంస్కృతిలో భాగం: హరివర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్

బోనం తెలంగాణ సంస్కృతిలో భాగమని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం శామీర్ పేట్ మండలంలోని అలియాబాద్, శామీర్ పేట్, బాబాగూడ, పొన్నాల్ గ్రామాల్లో, మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ లో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుల మధ్య మహిళలు బోనం ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలను దర్శించుకుని నైవేద్యం సమర్పించారు. కాగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి పలు గ్రామాల్లో నిర్వహించిన బోనాల పండుగలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, శామీర్‌పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, తూంకుంట మున్సిపల్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, నాయకులు మహేందర్ యాదవ్, రాంచందర్ యాదవ్, వైద్యనాథ్, సత్యనారాయణ, సాయి శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

రాంపల్లిలో ఘనంగా బోనాల వేడుకలు





నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలో ఆదివారం బోనాల వేడుకలు వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవార్లకు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శివ సత్తుల నృత్యాలు, ఆటపాటలు ఎంతగానో అలరించాయి. ముసురు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నా భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ను ఏర్పాటు చేశారు. అమ్మవారిని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్‌లు దర్శించుకున్నారు.

మరకత శివలింగాన్ని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు





నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో గురు పౌర్ణమి ఆదివారం సందర్భంగా శివాలయంలోని మరకత శివలింగం శాకంబరుడి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చింది. అనంతరం ఆషాఢ మాసం ఆదివారం సందర్భంగా మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు దుర్గం శంకర్ ముదిరాజ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట్ మాజీ సర్పంచ్ రేణుకా దేవి జగన్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మెన్ మహేష్, కమిటీ సభ్యులు లోకేష్, సురేష్, గ్రామస్తులు రోజరాణి పుష్పా, సత్యవతి, లక్ష్మి, సరిత, సబితా, రాజు, శృతి పంతులు సిద్ధు, శివ పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని సాయిబాబా ఆలయంలో చైర్మెన్ ధాత్రిక సింహం ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను పువ్వులు, రంగు రంగుల విద్యుత్తు దీపాలతో అలంకరించారు. మేడ్చల్ పట్టణం, మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బాబాను దర్శించుకున్నారు. ఈ మహోత్సవంలో ఏర్పాటు చేసిన నృత్య సంగీత విభావరి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు, ఈటల క్షమిత, మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి, ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ పాల్గొని బాబాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ ధాత్రికా సింహం మాట్లాడుతూ.. 25వేల మంది భక్తులు బాబాను దర్శించుకుని, 15వేల మంది అన్నదానంలో పాల్గొన్నారని తెలిపారు. సాయంత్రం పట్టణ ప్రధాన విధుల గుండా పల్లకి సేవ ఉంటుదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలు యాదవ్,పేరిక రమేష్, పూల నారాయణ, విష్ణుచారి, కే చంద్రశేఖర్ రెడ్డి, బి.రమేష్, తాళ్లపల్లి గిరిధర్, అశోక్, పూజరులు చంద్రమౌళి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రపంచ మెదడు దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మెదడు ఆరోగ్యం, సంరక్షణపై ప్రజల్లో అవగాహన రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందుకోసం ప్రతి ఏడాది జూలై 22వ తేదీన అంతర్జాతీయ మెదడు దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ ఏడాది థీమ్ మానసిక ఆరోగ్యం, మన మెదడు మీద ఒత్తిడి ప్రభావంపై కేంద్రీకరించి ఉంది అనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ ఎం.జయశ్రీ, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్ వారు పలు విషయాలను పంచుకున్నారు. ఒత్తిడి దీర్ఘకాలికం, అధికంగా ఉంటే, మెదడు ఆరోగ్యంపై దుష్ప్రభావాలు చూపవచ్చు. అల్జీమర్స్, పార్కిన్ సన్స్ వ్యాధి వంటి పరిస్థితులను కూడా పెంచవచ్చు. మెదడు ఒత్తిడి హార్మోన్లకు, వంటి కార్టిసోల్, చాలా సున్నితంగా ఉంటుంది. ఇది మెదడు కణాల సామాన్య కార్యాచరణను విఘటించి, కొన్ని సందర్భాల్లో కణాల మరణానికి కూడా దారి తీస్తుంది. దీని ఫలితంగా జ్ఞాపకశక్తి సమస్యల నుంచి మూడ్ డిసార్డర్స్ వరకు వివిధ లక్షణాలు వస్తాయి. మైండ్ ఫుల్నెస్ ప్రాక్టీస్ చేయడం, నియమిత శారీరక చర్యలో పాల్గొనడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించడం, తగినంత నిద్రపోవడం వంటి మార్గాలతో మెదడులను రక్షించవచ్చు, ఒత్తిడిని తగ్గించవచ్చు. ఈ జీవనశైలి మార్పులు మెదడు ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం చూపి, వయస్సుతో పాటు జ్ఞాపకశక్తిని రక్షించడంలో సహాయపడవచ్చు. ఒత్తిడి మానసిక ఆరోగ్య డిసార్డర్స్, వంటి డిప్రెషన్, ఆందోళన, మెదడు కార్యాచరణ, శ్రేయస్సుపై ప్రభావం చూపవచ్చు. ఈ పరిస్థితుల సరైన నిర్ధారణ, చికిత్స కోసం మానసిక ఆరోగ్య నిపుణుడి సహాయం పొందడం అత్యవసరం. న్యూరాలజిస్ట్‌తో నియమిత చెకప్స్ చేయడం ద్వారా ఏదైనా సాభావిత సమస్యలను ముందుగా గుర్తించి వాటిని ఇంకా పెరగకుండా నివారించవచ్చు.

బీజేపీ ఉద్దేశ్య పూర్వకంగానే కేజ్రీవాల్‌ను జైల్లో పెట్టింది



- ప్రశ్నించే గొంతుకులను బీజేపీ అణిచివేస్తుంది
- ఢిల్లీ అసెంబ్లీ చీఫ్ విప్, ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి దిలీప్ పాండే
- అరవింద్ కేజ్రీవాల్‌ను చంపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి
- రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

విద్య, వైద్యాన్ని ఉచితంగా అందిస్తూ దేశానికి మార్గదర్శిగా నిలిచిన అరవింద్ కేజ్రీవాల్ ను బీజేపీ ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగానే జైల్లో పెట్టిందని ఢిల్లీ అసెంబ్లీ చీఫ్ విప్, ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి దిలీప్ పాండే ఆరోపించారు.ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తో కలిసి దిలీప్ పాండే మాట్లాడుతూ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకలను బీజేపీ ప్రభుత్వం అణిచివేస్తుందని, అందులో భాగంగానే దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ ఆప్ నాయకులను బీజేపీ జైల్లో పెడుతుందన్నారు.బీజేపీకి సరైన ప్రత్యామ్నాయం ఆమ్ ఆద్మీ పార్టీ అని గుర్తించి, ఆప్ ను నామరూపం లేకుండా చేయాలని చూస్తుందన్నారు.ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర చేస్తుందన్నారు.బీజేపీ ఎన్ని కుట్రలు చేసిన భయపడేది లేదని, దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని చెప్పారు.ఆప్ నాశనానికి బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు.పార్టీకి ఢిల్లీ, పంజాబ్ ప్రజలు అండగా ఉన్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.ఆప్ పాలిత రాష్ట్రాలు విద్య, వైద్యంలో దేశంలో నెం.1గా ఉన్నాయన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రజలు ఆప్ ను అందరిస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.రాబోయే కాలంలో రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగిన ఆప్ అభ్యర్థులు బరిలో ఉంటారని తెలిపారు. ప్రజా సమస్యలను విస్మరిస్తే కాంగ్రెస్ పై కూడా పోరాటం సాగిస్తామని హెచ్చరించారు.అనంతరం ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ కేజ్రీవాల్‌ను చంపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.షుగర్ పేషేంట్ అయినా ఆయనకు మందులు ఆపేయడంతో 8 నుండి 10 కిలోల బరువు తగ్గారన్నారు.ఆయన ఆరోగ్య పరిస్థితి ఏ మాత్రం బాగాలేదన్నారు.ప్రభుత్వాన్ని కూలగొట్టే ప్రయత్నంలో భాగంగానే బీజేపీ ఈ విధంగా వ్యవహరిస్తుందన్నారు. జైల్లో పెట్టి ఉద్యమాన్ని ఆపలేరన్నారు.భవిష్యత్తులో తామంతా జై కేజ్రీవాల్ అంటూ కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు.

కేజ్రీవాల్ ఒక విజన్, ఆలోచన ఉన్న వ్యక్తిని కొనియాడారు.కేజ్రీవాల్ ను అరెస్ట్ చేస్తే పార్టీ పని అయిపోతుందని బీజేపీ అనుకుందన్నారు.పార్టీ నాశనానికి బీజేపీ కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డా.సల్మాన్ రాజ్, ఎంఏ.మజీద్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునా గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు విజయ్ ముల్లంగి తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ చట్టాలను.. కార్మికులకు అనుకూలంగా మార్చాలి

- సీఐటీయూ రవాణా రంగం కార్యదర్శి ఎల్ కోటిరెడ్డి

నవతెలంగాణ - ధూల్ పేట్

రవాణా రంగ చట్టాలను కార్మికులకు అనుకూలంగా ఉండే విధంగా మార్చాలని సీఐటీయూ రవాణా రంగం కార్యదర్శి ఎల్ కోటిరెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్వాన్, జియాగూడ గోపి, హోటల్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నూతన సీఐటీయూ ఆటో స్టాండ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో సెంట్రల్ గవర్న మెంట్ తీసుకువచ్చినటువంటి నేర చట్టాలు అట్లాగే మోటార్ వెహికల్ యాక్ట్ కు సంబంధించినటువంటి రూల్స్ ప్రమాదకరంగా మారాయన్నారు. ఈ క్రమంలో మోటరు లైనులో ఆధారపడి జీవించే వారికి, ఈ కొత్త చట్టం వలన ఎన్నో ప్రమాదకరమైన అంశాలు దాగి ఉన్నాయని సూచించారు. ఈ చట్టాలను కార్మికులకు అనుకూలంగా ఉండే విధంగా మార్చాలన్నారు. ఇప్పటికే మారిన రూల్స్‌తో వాహనాదారులు ఎంతో ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారన్నారు. చాలాన్‌లు చాలా పెద్ద ఎత్తున పెంచారని, దీంతో రవాణా రంగ కార్మికులకు ఎన్నో ఇబ్బందికరమైన పరిస్థితులు దాపురించాయని అన్నారు. ఈ క్రమంలో రవాణా రంగంలో ఉన్న డ్రైవర్లు అందరూ ఏకతాటి మీదికి వచ్చి, కమిటీలు ఏర్పాటు చేసుకొని, తమ సమస్యల పరిష్కారం కోసం, నిరంతరం మారుతున్న పరిస్థితులను ఎదిరించి పోరాటాలు చేయాలని ,కార్మికులకి ఆటో డ్రైవర్ల కి పిలుపునిచ్చారు.

నూతన కమిటీ

ఈ సందర్భంగా గోపి హోటల్ ఆటో స్టాండు నూతన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ ఇర్ఫాన్, ఉపాధ్యక్షుడిగా షేక్ సయ్యద్, కార్యదర్శిగా ఫారూఖ్, సహాయ కార్యదర్శిగా షేక్ ఇమ్రాన్, ట్రెజరీగా మహబూబ్, ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో సభ్యులుగా గౌస్ బాయ్, జమీల్, షేక్ మోయిన్, షేక్ మోసిన్, మహమ్మద్ ఇమ్రాన్, షేక్ సలీం, మహమ్మద్ ఇర్ఫాన్, సయ్యద్ షాబుద్దీన్, సయ్యద్ మహబూబ్, మహమ్మద్ షరీఫ్, షేక్ అప్సర్, లక్ష్మణ్ ప్రసాద్, నాజర్ ఖాన్, ప్రవీణ్, ఉన్నారు.

శ్రీ త్యాగరాయ గాన సభకు ఢోకా లేదు



- నిర్మాణాలు పటిష్టంగానే ఉన్నాయి
- తేల్చి చెప్పిన జేఎన్‌టీయూ టెక్నికల్ బృందం

నవతెలంగాణ-కల్చరల్

శ్రీత్యాగరాయ గాన సభ భవనం, ఇతర నిర్మాణాలకు ఢోకా లేదని, పటిష్టంగానే ఉన్నాయని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(హైదరాబాద్) టెక్నికల్ టీం తేల్చి చెప్పింది. గానసభ ఆడిటోరియం, ఇతర వేదికల పటిష్టతను పరిశీలించాలని గాన సభ మేనేజ్‌మెంట్ కోరిక మేరకు జేఎన్‌టీయూ బృందం శనివారం నిర్మాణాలను పరిశీలించింది. గాన సభ నిర్మాణ పటిష్టతకు సంబంధించి అన్ని పారా మీటర్స్‌లో ధృఢంగానే ఉందని నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి ఆదివారం గాన సభ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. జేఎన్‌టీయూ జారీ చేసిన ధ్రువీకరణ పత్రాన్ని విలేకరులకు సమక్షంలో ప్రదర్శించారు. గాన సభ నిర్మాణం నాణ్యతపై అనుమానాలు ఉంటే ధ్రువీకరణ పత్రం పరిశీలించు కోవచ్చన్నారు. పత్రికా సమావేశంలో గానసభ కార్యవర్గ సభ్యులు హాస్యావధాని శంకర నారాయణ, చక్రపాణి, బండి శ్రీనివాస్, గీతా దేవి తదితరులు పాల్గొన్నారు.

పల్లె లక్ష్మణ్‌రావు గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ్.. బలయ్



నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి జాతర మహోత్సవాలు పురస్కరించుకుని మారేడ్పల్లిలోని సామాజిక భవనంలో ఆదివారం ఆలయ్ బలాయ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులకు విందు ఏర్పాటు చేశారు. గత నలభై సంవత్సరాలుగా పల్లె లక్ష్మణ్ రావు బోనాల పండుగ మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం హయాంలో మొదటి సారిగా శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి జాతర జరుగుతున్న మూలంగా ఎంతో ఉత్సాహంగా ఆలయ్ బలాయ్ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమం లో రాష్ట్ర మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ హనుమంత రావు, ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు గౌడ్ శాలువాలు కప్పి సన్మానిం చారు. లక్ష్మణరావు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, విస్తృతంగా వర్షాలు కురిసి పాడి పంటలు పండించిన రైతన్నలు ఆనందోత్సాహాలతో ఉండాలని ఆ అమ్మవారితో వేడుకున్నట్టు తెలిపారు.

బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవిని కూకట్‌పల్లి కే కెటాయించాలి..

- ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ పదవి విషయంలో.. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులకు మద్దత్తు ఇవ్వాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను కూకట్‌పల్లి ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి కలిసి విన్నవించారు. ఈ మేరకు బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ పదవికి సంబంధించి దశాబ్దాలుగా కూకట్‌పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులకు అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. త్వరలోనే కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, మైనంపల్లి హన్మంతరావు, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేం.నరేందర్ రెడ్డి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకు వెళ్తానని యుగంధర్ రెడ్డి తెలిపారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన బోనాల పండుగ వేడుకలకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దీవెనలు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

గాంధీ అడుగుజాడల్లో నడుస్తాం



- శేరిలింగంపల్లి ఆర్యవైశ్య సంఘం సభ్యులు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

గాంధీ అడుగుజాడల్లో నడుస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆర్య వైశ్య సంఘాల సభ్యులు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన శుభసందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాస కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఆర్య వైశ్య సంఘాల సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘాల సభ్యులు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతగానో అభివృద్ధి చేశారని తెలిపారు. అభివృద్ధిలో మేము భాగస్వామ్యులం అవుతామని, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తామని, ఎమ్మెల్యే గాంధీ ఏ నిర్ణయం తీసుకున్న మాకు శిరోధార్యం అని తెలియచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చేసి తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాసటగా నిలవలన్నదే తన లక్ష్యం అని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యంగా భావించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ఆర్య వైశ్య సంఘాల సభ్యులు మండల ప్రెసిడెంట్ ధార లక్ష్మణ్, పబ్బా మల్లేష్, గంప సత్యం, రాజు, పాసుమర్తి శ్రీనివాస్, చిన్నం సత్యం, కోటేశ్వర రావు, పచ్చి పులుసు శ్రీనివాస్, జయకృష్ణ పాల్గొన్నారు.

పలు డివిజన్‌లో గురు పౌర్ణమి వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరధిలోని రాజీవ్ గృహ కల్పలో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలో వైభవంగా జరిగే ఆషాడం మాస బోనాలు పండుగ సందర్భంగా.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు అమ్మవారి దేవాలయలు సందర్శించారు. అలాగే గురు పౌర్ణమి సందర్భంగా, నియోజకవర్గంలో పలు సాయిబాబా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్, ప్రభాకర్ గౌడ్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఆషాడ మాసం గురు పౌర్ణమి సందర్భంగా హెచ్‌పీ రోడ్డులోని ముత్యాలమ్మ అమ్మవారు ఫతేనగర్ ఇండస్ట్రీ ఏరియాలో ఈదమ్మ ఆలయాల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తుము శ్రావణ్ కుమార్, మూసాపేట్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-బాలానగర్



కుత్బుల్లాపూర్‌లోని 130- సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్, భాగ్యలక్ష్మి కాలనీలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ హాజరై సద్గురు సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషి ప్రవర్తన, నడవడిక మంచిగా ఉండాలంటే మంచి గురువు సాంగిత్యం ఉండాలన్నారు. మన మంచి కోరి సన్మార్గాన్ని చూపే ప్రతి వ్యక్తి గురువుతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, వేడుకల నిర్వాహకులు పోలీస్ భాస్కర్ రెడ్డి, భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షులు సాగర్ రెడ్డి పాల్గొన్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



గురుపౌర్ణమి వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి స్థానిక సాయిబాబా దేవాలయాల్లో ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. సాయి బాబాకు అభిషేకం నిర్వహించారు గురు పౌర్ణమి పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా డి.ఎఫ్.సి.ఎస్ ఛైర్మెన్ మన్నె రాజు సాయిబాబాకు పాలాభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నాయకులు, స్థానిక ప్రజలు, యువకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



సుభాష్ 130 డివిజన్ పరిధిలోని అంజిరెడ్డి బస్తీలో సాయి బాబా దేవాలయంలో ఘనంగా నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకలలో స్థానిక కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మనలో జ్ఞాన జ్యోతిని వెలిగించి ప్రగతి పథంలో నడిపించే వాడే గురు అన్నారు. అలాంటి గురువులను ఆరాధించడం కోసమే గురు పౌర్ణమి చేసుకుంటామని తెలిపారు.కార్యక్రమం లో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ సత్యవాణి, డివిజన్ అధ్యక్షురాలు మంగ, సీనియర్ నాయకులు సత్యనారాయణ,విజయ్ కుమార్, జహంగీర్, విజయభక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పర్యావరణాన్ని సంరక్షించుకోవాలి



- కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సూరారం 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన సూరారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఈస్ట్ కాలనీలో స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మొక్కలు నాటి, ఆ మొక్కలను సంరక్షించుకొని, పెంచడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చూసినప్పుడే భావితరాలకు మంచి కాలుష్య రహిత సమాజాన్ని అందిస్తామని తెలిపారు. వివిధ ఫ్యాక్టరీల ద్వారా, మనుషుల ద్వారా వెలువడే కార్బన్డయాక్సైడ్‌లను చెట్లు పీల్చుకొని ఆక్సిజన్ మనకు అందిస్తాయి. వర్షాలు అధికంగా కురిసేందుకు మొక్కలు దోహదం చేస్తాయని, అడవులు ఎక్కువగా ఉన్న చోటనే వర్షాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి చెట్లను పెంచడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమం మన భవిష్యత్తుకు సంబంధించిందని ఎక్కడ ఖాళీ స్థలం ఉన్న, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా అన్ని స్థలాలలో అలాగే రహదారులకు ఇరుపక్కల అన్ని చోట్ల మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కెవి సుధాకర్, రామారావు, అప్పారావు, రామచందర్ ,సతీష్, గోపాల్ స్థానిక ప్రజలు, నాయకులు ఉన్నారు.

నగరంలో నీరా కేఫ్ కేంద్రాలను పెంచాలి



- ప్రకృతి పానీయం ప్రజలకు అందించాలి
- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ

నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్రంలో గత కేసీఆర్ ప్రభుత్వంలో నగరంలో నీరా కేఫ్‌లను ప్రారంభించిందని, ప్రకృతి పానీయం, ఆరోగ్యానికి అవసరమైన నీరాను రాష్ట్ర ప్రజలందరికీ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ సమావేశం బోయిన్‌పల్లిలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వి. వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆరోగ్యానికి ప్రమాదకరమైన లిక్కర్, థమ్స్ అప్, కోకో కోలా లాంటి శీతల పానీయాలు ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చి బడా పారిశ్రామికవేత్తలు కోట్లకు పడగెత్తుతున్నారని తెలిపారు. ప్రకృతి పానీయమైన నీరా, స్వచ్ఛమైన కల్లును అందరికీ అందుబాటులోకి తెచ్చి ప్రభుత్వమే ప్రచారం చేసినట్ల యితే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. దీనిపై ఆధారపడిన కల్లుగీత కార్మికులకు ఉపాధి కలుగుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కప్పల లింగం గౌడ్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సభ్యత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రుణ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమా వేశంలో సట్ల ప్రభాకర్ గౌడ్, పంజాల యాదగిరి గౌడ్, దొంతి ఆంజనేయులు, శ్రీశైలం గౌడ్, జనగాని రాజు గౌడ్, వేణుగోపాల్ గౌడ్, లలితా గౌడ్, సుధగాని రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



- కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని సుభాష్ నగర్ 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అన్నారు. ఆదివారం కార్పొరేటర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పొరేటర్ హేమలత సురేష్ రడ్డి లబ్ధిదారులకు అందజేశారు. తన డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్ చెందిన చంద్ర శేఖర్‌కు రూ.29 వేలు, కృష్ణారెడ్డికి రూ.23 వేల 5 వందలు వైద్య ఖర్చుల కోసం మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... సీఎం సహాయనిధ పేద ప్రజలకు వెలుగు నింపుతుందన్నారు. ఆపదలో సీఎం సహాయనిధి ఆపద్బాంధవుగా ఆదుకుంటుందని తెలిపారు. మానవ త దృక్పథంతో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నారని అన్నారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం పరుచుకోవాలని తెలిపారు. ఆపద సమయంలో ఆదుకున్న ఎమ్మెల్సీ రాజుకు, కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల భవితకు పునాదులు వెయ్యాలి



- మల్కాజిగిరి ఎంపీ.ఈటల రాజేందర్
- బ్రైట్ కాన్సెప్ట్ యూరోకిడ్స్ పాఠశాల ప్రారంభం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థుల భవితకు పునాదులు వెయ్యాలని అప్పుడే వారు ఉన్నతులుగా ఎదుగుతారని మల్కాజిగిరి ఎంపీ. ఈటల రాజేందర్ సూచించారు. ఈ మేరకు ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి,రంగారెడ్డినగర్ ప్రాంతంలో బ్రైట్ ఉన్నత పాఠశాల ఛైర్మన్ లయన్ వినోద్ జాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రైట్ ఎడ్యుకేషనల్ సొసైటీ యూరోకిడ్స్ పాఠశాల ఆయనతో పాటు స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకా నంద్ స్థానిక కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నందనం దివాకర్, మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు లయన్ కే.రామేశ్వర్ రెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతర గతి ప్రజలు నివసించే ఈ ప్రాంతంలో పాఠశాల ఏర్పా టు చేయడం అభినందనీయమని యాజమాన్యాన్ని ప్రశంసించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించి ఈ ప్రాంతానికే తలమానికంగా నిలవాలని ఆకాంక్షించారు. స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకా నంద్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అత్యధికంగా పేద,కార్మిక, కర్షక కుటుంబాలు స్థిరపడ్డారని వారి పిల్లలకు తక్కువ ఫీజులతో మెరుగైన విద్యనందించాలని యాజమాన్యానికి తెలిపారు. బ్రైట్ యూరో కిడ్స్ పాఠశాల ఛైర్మన్ లయన్ వినోద్ జాదవ్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబుద్ధుల తోపాటు క్రీడలు,సామాజిక అంశాల పట్ల విద్యార్థులకు పూర్తిస్థా యి శిక్షణ తోపాటు అవగాహన కల్పిస్తూ ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ట్రస్మ ఉపాధ్యక్షులు లయన్ బీర్రు. ఆంజనేయులు, పలు పాఠశాలల కరస్పాండెంట్లు గడ్డమీది బాలరాజు గౌడ్, చేప్యాల నరసింహులు గౌడ్, యూరో కిడ్స్ పాఠశాల ఇన్‌చార్జి వికాస్ జాదవ్, బ్రైట్ పాఠశాల ఇన్‌చార్జి ఆయేషా బేగం, సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజ్, విశ్రాంత ఆర్మీ కెప్టెన్ భీమయ్య, స్థానిక తదితరులు పాల్గొన్నారు.

భవాని మార్కెటింగ్ సెంటర్ ప్రారంభోత్సవం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి సుభాష్ నగర్‌లో దేవా రామ్ నూతనంగా ఏర్పాటు చేసిన 'భవాని మార్కెటింగ్ సెంటర్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి భవాని మార్కెటింగ్ సెంటర్‌ని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రూపారామ్, బన్వర్ లాల్ చౌదరి, చక్రి, నాగదీప్ గౌడ్, మహేష్, ఈశ్వర్, శివ, శ్యామ్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌కు ఆహ్వానం..



నవతెలంగాణ-దుండిగల్

బోనాల ఉత్సవాలకు హాజరువాలా రావాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌ని నిర్వాహకులు ఆహ్వానించారు. డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ రాజీవ్ గృహకల్పకు శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దేవస్థానం, శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి యూత్ సభ్యులు ఆదివారం డిప్యూటీ మేయర్ కార్యాలయంలో కలిశారు. బోనాల ఉత్సవాలు, తొట్టెలు, రవాలని ఆహ్వాన పత్రికలను అందజేసి ఆహ్వానించారు.

ప్రకృతే జీవనాధారం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మానవాళి మనుగడకు ప్రకృతే జీవనాధారం అని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి అన్నారు. ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి రాజీ గృహకల్ప సమీపంలోని శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె.శేఖర్ యాదవ్ తో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య భూతాన్ని తరిమికొట్టాలంటే ప్రతి ఒక్కరు ఇంటింటికి మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళీకృష్ణ, జగదీష్, మేకల సురేష్ రెడ్డి, శ్రీనివాస్ చారి, వసుంధర తదితర బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ సీనియర్ సిటిజెన్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు, నిజాంపేట్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు గురుపౌర్ణిమ సందర్భంగా శ్రీశ్రీశ్రీ సాయిబాబా దేవాలయం నందు పూజా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద, స్థానిక డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ మాధవితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలాజీ నాయక్, బొర్రా దేవి, గాజుల సుజాత, సీనియర్ నాయకులు కొలన్ సునీల్ రెడ్డి, నాయకులు సాంబశివారెడ్డి, నిజాంపేట్ శ్రీ శిరిడి సాయిబాబా మందిరం ఆలయ కమిటీ వ్యవస్థాపకులు ఏనుగుల సురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు ఏనుగుల రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,సీనియర్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామ్ రామ్ మహారాజ్ జయంతి వేడుకలు..



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బంజారా సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో బంజారా ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవలల్ మహారాజ్ వంశస్థులు మహాతపస్వి నిత్య బ్రహ్మచారి సేవలాల్ మహారాజ్ అడుగు జాడల్లో నడిచిన రామ్ రామ్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప వాటర్ ట్యాంక్ దగ్గర జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బంజారా జ్ఞానానికి బంజారా కవి డాక్టర్ ఎస్సీ నాయక్ ముఖ్య అతిధులుగా హాజరై స్వామి వారికి ఘనంగా పూజలు నిర్వహించి, బోగ్ బండారు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, 20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ, నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రనాయక్, ఉపాధ్యక్షులు రవీందర్ నాయక్, రంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు స్వామి నాయక్, పాండు నాయక్ జాదవ్ క్యాషియర్ నినావత్ పాండు నాయక్ క్యాషియర్, బంజారా సేవా సంఘం ప్రచార కమిటీ అధ్యక్షులు గోపాల్ నాయక్, ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రవి నాయక్, తుకారాం నాయక్, రవి నాయక్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

5

ఎల్బీనగర్ - మహేశ్వరం

సోమవారం | జూలై 22, 2024 | www.navatelangana.com

రామ్మోహన్ గౌడ్‌ను సన్మానించిన మహమ్మద్



నవతెలంగాణ - చైతన్యపురి

ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్‌ను గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా మైనార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్కే మహమ్మద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎస్కే మహమ్మద్ మాట్లాడుతూ తన రాజకీయ గురువు రామ్మోహన్ గౌడ్ అని, ఆయన సహాయ సహకారాలతోనే రాజకీయంలో ఓనమాలు నేర్చుకున్నానని ఆనందం వ్యక్తం చేశారు.

మాన్ సూన్ టీం అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-హయత్ నగర్

వర్షాకాల దృష్ట్యా మాన్ సూన్ టీం అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని విజయవాడ జాతీయ రహదారి చింతలకుంట నుండి మధుర నగర్ కాలనీలోకి వచ్చిన వర్షపు నీటిని ఆదివారం స్థానికులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి రోడ్లు చెరువులను తలపిస్తున్నాయన్నారు. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని మెయిన్ ట్రంకు లైన్లకు మళ్లించే విధంగా తక్షణమే చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. డయల్ 100కు ఫోన్ చేసిన వెంటనే డీఆర్ఎఫ్, మాన్ సూన్ టీం అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షాకాల దృష్ట్యా వెనువెంటనే సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన మల్‌రెడ్డి



నవతెలంగాణ -ఎల్బీనగర్

ఎల్బీనగర్ ఆర్టీసీ కాలనీలో పలు అభివృద్ధి పనులను తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మల్ రెడ్డి రాం రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కాలనీలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవనం, సీసీ కెమెరాలు, శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థాన పునరుద్ధరణ పనులకు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట కార్పొరేటర్ పవన్ కుమార్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహా రెడ్డి, కాలనీ అధ్యక్షులు కల్లు పెంటా రెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు కంచర్ల యోగిందర్ రెడ్డి, కాలనీ కార్యదర్శి వనం నరసింహ, మారపాకల సాంబయ్య గౌడ్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కల్లు జగన్మోహన్ రెడ్డి, కోశాధికారి సోమనర్సయ్య, కల్లు సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని
మహిళను మోసం చేసిన ఓ ప్రభుత్వ ఉద్యోగి

నవతెలంగాణ -నాగోల్

ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని ఓ మహిళ వద్ద ఓ ప్రభుత్వ ఉద్యోగి డబ్బులను తీసుకొని మోసం చేసిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితురాలు, ఎస్ఐ శివనాగ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోలు డివిజన్‌లోని మమతా నగర్ ప్రాంతానికి చెందిన నాగులపాటి శ్రావణి ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతోంది. ఈ తరుణంలో తన కుటుంబానికి స్నేహితుడైన భువనగిరిలోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన బండారపు కిరణ్ కుమార్ భువనగిరి టీఎస్ఎస్‌పీడీసీఎల్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో బండారపు కిరణ్ కుమార్ 2021లో తాను పనిచేస్తున్న ప్రదేశంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని శ్రావణిని నమ్మించాడు. అందుకు కొంత డబ్బు ఇవ్వాలని కోరాడు. దీంతో బాధితురాలు ఉద్యోగం వస్తుందనే నమ్మకంతో అతని మాయమాటలు నమ్మి మొదటిసారిగా 1,70,000, మరోసారి తొమ్మిది లక్షల రూపాయలను బండారు కిరణ్ కుమార్‌కు అందించినట్లు తెలిపారు. ఉద్యోగ విషయమై మధ్య మధ్యలో అతన్ని ప్రశ్నించగా.. ప్రక్రియ ఆలస్యం అవుతుందని పొడిగస్తూ వచ్చినట్లు పేర్కొన్నారు. ఇలా పలుమార్లు ఉద్యోగం కోసం నిలదీయడంతో కిరణ్ కుమార్ ఆలస్యం చేయడంతో వారి పెద్దలు సమక్షంలో సమావేశమయ్యారు. దీంతో కిరణ్ కుమార్ టీఎస్-ఎస్‌పీడీసీఎల్ నుండి ఒక జాయినింగ్ లెటర్ వచ్చిందని ఇచ్చాడు. సదర్ లెటర్‌ను ఆరా తీయగా అది నకిలీదని తేలిందని తెలిపారు. దీంతో బాధితురాలు తనకు ఉద్యోగం వద్దు, తన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరింది. కిరణ్ కుమార్ పెద్దల సమక్షంలో ఆరు మాసాలలో డబ్బును తిరిగి ఇస్తానని ఒప్పుకున్నట్టు తెలిపారు. కానీ నేటికీ ఆ డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని బాధితురాలు శ్రావణి ఈ నెల ఈనెల 20న బండారు కిరణ్ కుమార్‌పై నాగోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

'దొరల పాలనకు మించిన కాంగ్రెస్ పాలన'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

దొరల పాలనకు మించి కాంగ్రెస్ పాలన ఉందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి విమర్శించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో శనివారం రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం ప్రోటోకాల్‌కు విరుద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన అంటే ఇదేనా అని, ప్రజాస్వామ్యంలో ప్రోటోకాల్ పాటించలేదని, దీనికి మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, కమిషనర్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. అందుకు మేయర్, కమిషనర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్లను వేదికపైకి పిలువకుండా అవమాణపర్చడం జరిగిందన్నారు. వేదికపై సమావేశానికి సంబంధం లేని కాంగ్రెస్ పార్టీ నాయకులు కూర్చోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రోటోకాల్ పాటించకుండా నియంతలా పాలన చేసిన మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రజలు ఏవిధంగా ఎన్నికల్లో బుద్ధి చెప్పారో రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అదే గతి పడుతుందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ, రాష్ట్ర రైతు నాయకులు ఏనుగు రాంరెడ్డి, యువమోర్చా రాష్ట్ర నాయకులు శూరకర్ణ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజ శేఖర్ రెడ్డి, మామిడిపల్లి మాజీ కౌన్సిలర్ ఈరెంకి వేణుగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జోరల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య కాలేజీలో
విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-చైతన్యపురి

శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం వేధింపులు భరించలేక ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటన శనివారం రాత్రి చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం చెదురు బావి తండాకు చెందిన హరీశ్ కూతురు రేణుశ్రీ.. ఆర్కేపురం డివిజన్ హరిపూరి కాలనీలోని శ్రీ చైతన్య కళాశాల కేకే బాలికల క్యాంపస్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఇంటర్ మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గాను 432 మార్కులు సాధించింది. గత కొన్ని రోజులుగా మానసిక వేదనకు గురవుతుంది. ఈ క్రమంలో శనివారం హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే విద్యార్థులు గమనించి కళాశాల ప్రిన్సిపాల్‌కు తెలియజేశారు. వెంటనే విద్యార్థిని సమీపంలోని ప్రవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. విషయం తెలుసుకున్న చైతన్యపురి సీఐ వెంకటేశ్వర్లు ఘటనాస్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ సభ్యుల ఆందోళన..

కళాశాల ప్రిన్సిపాల్ వేధింపులకు తట్టుకోలేక తన కూతురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని కుటుంబ సభ్యుల ఆందోళన చేపట్టారు. జరిగిన సంఘటనకు కళాశాల యాజమాన్యం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి :

ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం డిమాండ్..

తక్షణమే ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు గోపినాయక్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ మాట్లాడుతూ శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థలలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం కొత్తేమీ కాదు అని, ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నా ప్రభుత్వం వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం అని అన్నారు. విద్యార్థులను చదువుల పేరుతో ఒత్తిడికి గురిచేస్తూ ర్యాంకులే ధ్యేయంగా విద్యా సంస్థలను నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వం వీటి పట్ల చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణంగా నిలుస్తున్న శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థలను మూసివేయాలని కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

చైతన్యపురి శ్రీ చైతన్య కాలేజీ ఎదుట ధర్నా

నవతెలంగాణ -ఎల్బీనగర్

చైతన్యపురి శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న రేణుశ్రీ ఆత్మహత్యకు యత్నించిన ఘటన బాధాకరమని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సామిడి వంశీ వర్ధన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం శ్రీ చైతన్య కాలేజీ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి ఆత్మహత్యాయత్నం పట్ల యాజమాన్యంపై అనుమానం ఉందని ఆరోపించారు. లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ కార్పొరేట్ విద్యా సంస్థలు తల్లీదండ్రుల ఆశలను వ్యాపారంగా మార్చుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని విద్యాసంస్థల యాజమాన్యానికి కనీసం పిల్లలను జాగ్రత్తగా చూసుకునే శ్రద్ధ లేదని ఆరోపించారు. హాస్టల్ ఇంచార్జి ఈ ఘటన జరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ ధర్నాలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి అరుణ్ కుమార్ గౌడ్, సహాయ కార్యదర్శి వినోద్, హయత్ నగర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జిన్నా బన్నీ, వైస్ ప్రెసిడెంట్ ఏన్నపల్లి ఉపేందర్, జాయింట్ సెక్రెటరీ జూనోతల భాను ప్రకాష్, తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పట్టపగలు
వెలుగుతున్న విద్యుత్ దీపాలు



కార్పొరేటర్ పవన్‌కుమార్ యాదవ్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్షంతో పట్టపగలు నడిరోడ్డుపై విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయని కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మామిడిపల్లి నుండి జీఎంఆర్ స్కూల్ వరకు గత 3 నెలల కిందట నిర్మించిన 100 ఫీట్ల 2కీ మీ రోడ్డు శంషాబాద్ రోడ్డుకు కలిపినట్టు తెలిపారు. ఈ రోడ్డుకు మధ్యలో వేసినటువంటి సెంట్రల్ లైటింగ్ సిస్టం 24 గంటలు వెలుగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ విషయంపై ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు, లైన్మెన్, ఏఈలకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ రహదారిపై విద్యుత్ అధికారులు, సిబ్బంది నిరంతరం తిరుగుతున్నా ఎందుకు పట్టించుకోవటం లేదో అర్థం కావటం లేదని అవేదన వ్యక్తం చేశారు. 24 గంటలూ విద్యుత్ దీపాలు వెలిగితే ఎంత విద్యుత్ వృధా అవుతుందో గమనించాలని కోరారు. ఈ విషయాన్ని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయినప్పటికి మూడు నెలల నుంచి ఎవరు కూడా స్పందించట్లేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సూరజ్‌నగర్ ఫేజ్-3 కాలనీ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలోని సూరజ్ నగర్ ఫేజ్-3 కాలనీ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వై. భూపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆర్. సంజీవరెడ్డి, జగత్ రాజు, సెక్రటరీగా జి.శ్రీనివాస్ గౌడ్, జాయింట్ సెక్రటరీగా నర్సింహ, ట్రెజరర్‌గా జంగయ్యలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సీసీ రోడ్లు, యూజీడీ, తాగునీరు ఇతర మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాలనీ సలహాదారులు, సభ్యులు మల్లేష్ యాదవ్, శ్రీనివాస్, కృష్ణయ్య, వెంకటేష్ యాదవ్, వేణు, రామకృష్ణ, రమేష్ యాదవ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రోమా ఎన్‌క్లేవ్-3 ఓనర్స్ వెల్ఫేర్
అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా షేక్ ఫిరోజ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రోమా ఎన్‌క్లేవ్-3 ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా షేక్ ఫిరోజ్ నియమితులయ్యారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ పరిధిలోని రోమా ఎన్‌క్లేవ్-3 ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ కాలనీల్లో కాలనీ వాసులందరు ప్రత్యేక సమావేశం నిర్వహించి.. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రోమా ఎన్‌క్లేవ్-3 ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా షేక్ ఫిరోజ్, ఉపాధ్యక్షుడిగా అనిల్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా విజయ్ కుమార్ యాదవ్, సహాయ కార్యదర్శిగా సుభాస్ శ్రీ వాస్తవ, కార్యవర్గ సభ్యులుగా వైఎల్ వి.దుర్గా ప్రసాద్, మైస చక్రపాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కాలనీ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

పలు చోట్ల ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



నవతెలంగాణ -నాగోల్

గురు పూర్ణిమ సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ సాయి బాబా దేవాలయంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఆయన సతీమణి ఉప్పల స్వప్న బాబాను దర్శించుకున్నారు. తర్వాత ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి బాబా టెంపుల్ మాజీ చైర్మెన్ మల్లయ్య గుప్త, బచ్చూ గంగాధర్, టెంపుల్ చైర్మెన్ శ్యామ్, ట్రస్ట్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామంలోని శ్రీ సద్గురు సాయిబాబా ఆలయంలో ఆదివారం గురు పూర్ణిమ పర్వదిన సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు అశోక్, నిమ్మల రవికాంత్ గౌడ్, అరేందర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఎల్బీనగర్



గురు పౌర్ణమి సందర్భంగా దిల్ సుఖ్ నగర్ సాయి బాబా దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దర్శించుకున్నారు. స్పీకర్‌కు సాయి బాబా దేవాలయం చైర్మెన్ శ్యాంకుమార్, మాజీ చైర్మెన్ గుండా మల్లయ్య స్వాగతం పలికారు.

పెద్ద అంబర్‌పేటలో మహా అన్నదానం

నవతెలంగాణ-పెద్దఅంబర్‌పేట్

పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ సాయినగర్ కాలనీ సాయి బాబా ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు



ముత్తడి శేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన దాత పబ్బతిరెడ్డి రాంరెడ్డి, వడ్డేపల్లి దయాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, పోరెడ్డి మల్లారెడ్డి, నిరంజన్ రెడ్డి, విఠల్ గౌడ్, పడమటి సుధాకర్ రెడ్డి, భాను ప్రకాష్, మునుకుంట శ్రీనివాస్ గౌడ్, కృష్ణా రావు, కన్నా రెడ్డి, మాధవ్ రెడ్డి, అమురం రాజి రెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

గురు పౌర్ణమిని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని అల్కాపురి కాలనీలో ఉన్న సాయిబాబా దేవాలయంలో ఆర్కేపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో పిట్ట సుమతి హరినాథ్ రెడ్డి, శ్రీనివాస్, బొడ్డుపల్లి మహేందర్, పెద్దవూర సైదులు, కోటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఆగస్టు 9న
హలో మాదిగ..ఛలో ఢిల్లీ మహా ధర్నా

నవతెలంగాణ-హయత్ నగర్

ఆగస్టు 9న నిర్వహించనున్న హలో మాదిగ..ఛలో ఢిల్లీ మహా ధర్నాను విజయవంతం చేయాలని పంతం ఉపేందర్ కోరారు. ఎల్బీనగర్‌లో ఉన్న మహనీయుల విగ్రహాల ఎదుట ఆదివారం పంతం ఉపేందర్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. గత 30 సంవత్సరాల నుండి ఏబీసీడీ వర్గీకరణ లక్ష్య సాధనగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం చేస్తుందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వర్గీకరణ జరగడం లేదన్నారు. ఈసారైనా పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రవేశ పెట్టాలని కోరుతూ ఢిల్లీలో జరిగే మహా ధర్నాకు ఎల్బీనగర్ నియోజక వర్గం నుండి అధిక సంఖ్యలో మాదిగలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్య క్రమంలో అదిరాల రవి జిల్లా ప్రసిడెంట్, వేమూగంటి సం పత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ద్యావని నర్సిమ్మ జిల్లా ఇం చార్జి, గుండెరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి, చిట్టం అశోక్ జిల్లా కమిటీ, చిన్నగాల యాదయ్య రాష్ట్ర ఉపాధ్యక్షలు, ఆకారపు రుకమ్మ జాతీయ మహిళా అధ్యక్షులు, వరకాల భిక్ష పతి, గడ్డ మీద గణేష్, రామస్వామి, గంగాధరి రమణమ్మ, సుగుణమ్మ, అంజమ్మ, యాదమ్మ అల్లూరి ముకుందం, ఇరుగు రవి, మంద దేవా, కాంతి కుమార్ , భచాలికురా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ అర్పిత ప్రతిఏటా వివిధ రంగాల్లో ఉన్నటువంటి నిష్ణాతులకి ప్రధానం చేసే అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షులు డా.గణగళ్ల విజయ్ కుమార్ చిక్కడపల్లి లోనీ సమావేశ మందిరం లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్య, వైద్యం, నృత్యం, సాహిత్యం, ఆధ్యాత్మిక, క్రీడ, సమాజసేవ, విధి నిర్వహణ, సాంస్కృతిక సేవా రంగాల్లో ఉన్నటువంటి నిష్ణాతులకు అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతిభ గల ఆసక్తి కలవారు 9391379903 వాట్సాప్ నెంబర్‌కు వివరాలను పంపించాల్సిందిగా కోరారు. అవార్డులకు ఎంపికైన వారికి ఆగస్టు 26న హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు.

నేడు హిందీ భాషా వేత్త తెలుగు భాషాభిమాని యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్‌కు సినారె పురస్కారం

నవతెలంగాణ-కల్చరల్

హిందీ భాషా వేత్త తెలుగు భాషాభిమాని డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ కు విఖ్యాత కవి డాక్టర్ సి.నారాయణ రెడ్డి 93వ జన్మ దిన సందర్భంలో సినారె పురస్కారం సోమ వారం బహూకరిస్తున్నట్లు ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి స్థాపకుడు డాక్టర్ ఎం కె రాము తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయం లోని ఎన్. టీ.ఆర్ కళా మందిరం లో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొనగా కేంద్ర పూర్వ మంత్రి డాక్టర్ వేణు గోపాలా చారి అధ్యక్షత వహిస్తారు. సివిల్ సర్వీస్ విశ్రాంత ఉన్నత అధికారి డాక్టర్ కె వి రమణ పాల్గొని లక్ష్మి ప్రసాద్ సంస్థ పక్షాన సత్కారం చేస్తారు ఈ సందర్భంలో సినారె సినీ గీత విభావరి వుంటుందని డాక్టర్ రాము తెలిపారు.

'ఎన్జీవోలకు గుర్తింపు అవసరం'

- ఆల్ ఇండియా కాన్ఫిడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఢిల్లీ, హైదరాబాద్ వైస్-ప్రెసిడెంట్ పోనుగోటి చొక్కా రావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

అంధత్వంతో బాధపడుతున్న విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధుల కోసం ఎన్జీవోలు చేస్తున్న సేవలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని ఆల్ ఇండియా కాన్ఫిడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఢిల్లీ, హైదరాబాద్ వైస్-ప్రెసిడెంట్, తెలంగాణ డెవలప్మెంట్, వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్ జనరల్ సెక్రటరీ పోనుగోటి చొక్కా రావు కోరారు. అంధ పాఠశాలలు, సంస్థలను నడుపుతున్న ఎన్జీవోలకు అవసర మైన సహాయం ప్రభుత్వాలు అందించడం లేదన్నారు. అంధులు, వికలాంగుల కోసం తాము దాతలు, శ్రేయోభిలాషుల నుండి ఉదారంగా ఆర్థిక సహాయం అందుకో వడానికి ఎదురుచూస్తున్నామన్నారు. ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న వికలాంగుల సమస్యలను పరిష్కరించ డంలో తమ సంస్థ విజయం సాధించిందని, దివ్యాంగులు, వికలాంగులతో సమానంగా అంధుల యజమాన్యంలోని వాహనాలకు జీఎస్టీ, జీవిత పన్ను మినహాయింపు, అంధ ఉద్యోగుల పోస్టింగులు, బదిలీలు, బ్రెయిలీ ప్రింటింగ్ ప్రెస్ మూసి వేయకుండా ఆపడం వంటి సమస్యలను ప్రభుత్వ సంస్థలతో అనుసరించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ విషయాల్లో తాము కొన్నిసార్లు కోర్టులను ఆశ్రయించవలసి వచ్చిందని గుర్తు చేశారు. గత 3 దశాబ్దాలుగా డ్వాబ్ సంస్థను నిర్వహిస్తున్నామన్నారు. అంధులు, వికలాంగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై తమ సంస్థ పోరాటం సాగించిందని, అందులో భాగంగా ఎస్సీలో అంధ విద్యార్థులకు 3 భాషలను తప్పనిసరి చేయడం.. అంధుల కోసం వైన్ షాప్‌ల కేటాయింపులో కోర్టు ఉత్తర్వులు పొందడం వంటి తదితర సమస్యలను పరిష్కరించడంలో తాము విజయం సాధించామని ఆయన పేర్కొన్నారు.

బహిరంగంగా మద్యం సేవిస్తున్న మందుబాబులు



- కనీసం అటువైపు చూడని పోలీసులు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికులు

నవతెలంగాణ-ముషీరాబాద్

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలకు పండుగ సందర్భంగా సికింద్రాబాద్ వ్యాప్తంగా మద్యం దుకాణాలు మూతపడడంతో మందుబాబుల కన్ను ముషీరాబాద్‌పై పడింది. ముఖ్యంగా రామ్ నగర్ చౌరస్తా ప్రధాన రహదారిపై గల ఓం సాయి లిక్కర్ మార్ట్ వద్ద మందుబాబులు విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ నానా బీభత్సం సృష్టిస్తున్నారు. ఉదయం నుంచి ఇదే తంతు నడుస్తున్న కనీసం పోలీసులు ఎటువైపు కన్నెటి చూడలేదు. ఇదే అదునుగా వైన్స్ యజమానులు విచ్చలవిడిగా మద్యాన్ని విక్రయిస్తూ జేబులు నింపుకోవడం చూస్తున్నారే తప్ప.. మందుబాబులను అదుపు చేసి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చూడాలని లేకపోవడం ఆలోచించాల్సిన విషయం. మద్యం సేవిస్తూ ఆ వ్యర్థాలను ప్రధాన రహదారిపై పడవేస్తూ రామ్ నగర్ చౌరస్తాలో నానా బీభత్సం సృష్టిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే చర్య తీసుకోవాలని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తమతో చదువుకున్న సహవిద్యార్థి ఎంపీ కావడం తమకెంతో గర్వకారణం



నవతెలంగాణ-ధూల్ పేట్

ఆనాడు తమతో చదువుకున్న సహ విద్యార్థి నేడు ఆదిలాబాద్ జిల్లాకు ఎంపీగా కావడం తమకు ఎంతో గర్వకారణమని 1989 బ్యాచ్ బీఈడీ పూర్వ విద్యార్థులు కె. సంపత్ కుమార్, రత్నం, మశ్చేంద్ర, ఆమర్నాట్లు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పతే మైదాన్ క్లబ్లో ప్రభుత్వ కాంప్రిహేన్సివ్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ బీఈడీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా పూర్వ విద్యార్థి, ఆదిలాబాద్ ఎంపీ జి.నగేశ్ హాజరై ఆనాడు తనతో చదువుకున్న సహా విద్యార్థులను మర్యాదపూర్వకంగా పలకరించి వారి యోగక్షేమాలు, ప్రస్తుత పరిస్థితులు, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ నగేశను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. తమతో చదువుకున్న నగేశ్ ఈరోజు రాజకీయ నాయకుడిగా ప్రజాపాలన కొనసాగిస్తుండటం తమకు ఎంతో గర్వకారణంగా నిలిచిందని. వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శాలిని, సీతా, నరహరి, రామనందయ్య అమర్నాద్, రాఘవయ్య, బాల్ రెడ్డి, ఇంద్రసేనా రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ త్యాగరాయ గాన సభకు ధోకా లేదు

- నిర్మాణాలు పటిష్టంగానే ఉన్నాయి
- తేల్చి చెప్పిన జెఎన్‌టీయూ టెక్నికల్ బృందం



నవతెలంగాణ-కల్చరల్

ప్రతిష్టాత్మక శ్రీ త్యాగరాయ గాన సభ భవనం.ఇతర నిర్మాణాలకు ధోకా లేదని, పటిష్టంగానే ఉన్నాయని జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(హైదరాబాద్) టెక్నికల్ టీం తేల్చి చెప్పింది. గానసభ ఆడిటోరియం, ఇతర వేదికల పటిష్టతను పరిశీలించాలని గానసభ మేనేజ్ మెంట్ కోరిక మేరకు.. జేఎన్‌టీయూ బృందం శనివారం నిర్మాణాలను పరిశీలించింది. గాన సభ నిర్మాణ పటిష్టతకు సంబంధించి అన్ని పారా మీటర్స్‌లో ధృఢంగానే ఉందని నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి ఆదివారం గాన సభ సమావేశ మందిరం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. జేఎన్‌టీయూ జరీ చేసిన ధ్రువీకరణ పత్రాన్ని విలేకరులకు సమక్షంలో ప్రదర్శించారు. గాన సభ నిర్మాణం నాణ్యత పై అనుమానాలు ఉంటే ధ్రువీకరణ పత్రం పరిశీలించుకోవచ్చునని అయన అన్నారు. పత్రికా సమావేశంలో గాన సభ కార్యవర్గ సభ్యులు హస్యావదాని శంకర నారాయణ, చక్రపాణి, బండి శ్రీనివాస్, గీతా దేవి తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో సృజనాత్మక ఆలోచనలు



- ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

సృజనాత్మకమైన ఆలోచనలకు పుస్తక పఠనం ఎంతగానో దోహదపడుతుందని ఐటీ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేష్ రంజన్ అన్నారు. ప్రతి వ్యక్తిలో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను తెలుసుకునేందుకు, గజిబిజి జీవితంలో శాంతంగా ఉండడం ఎలా అనే అంశాలపై రోహిత్ ఆర్ చౌదరి రచించిన ఇంట్రో వేటివ్ పుస్తకాన్ని జైష్ రంజన్ కంట్రీ క్లబ్ లో సంస్థ చైర్మన్ వై రెడ్డితో ఆవిష్కరించారు. రచయిత రోహిత్తో కలిసి ఆయన మాట్లాడారు. రోహిత్ రచించిన ఈ పుస్తకం అద్భుతమని అన్నారు. తమలోని శక్తి యుక్తులను తెలుసుకునేందుకు ఈ పుస్తకం దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజికవేత్తలు రచయితలు పాల్గొన్నారు.

ఘనంగా ఘటాల ఊరేగింపు

- వెయ్యి మంది పోలీసులతో భారీ బందోబస్తు
- స్వాగతం పలికిన రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్



నవతెలంగాణ-చంద్రాయన గుట్ట

దర్వాజాలోని చారిత్రాత్మక ఆషాడ మాసం బోనాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఘటాల కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. సాయంత్రం మూడు గంటలకు ప్రారంభమైన ఘట్టాలు శాలిబండలోని జగన్నాథ స్వామి దేవాలయం నుండి ప్రారంభమై శాలిబండ లాల్ దర్వాజా మోడ్ ప్రాంతం గుండా ఊరేగింపుగా భక్తి శ్రద్ధలతో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్య ఘటన ఊరేగింపు ప్రారంభమైంది. లాల్ దర్వాజా మోడ్ వద్ద ఏర్పాటుచేసిన స్వాగత వేదిక పై ఊరేగింపు కమిటీ చైర్మెన్ గాజుల అంజయ్య స్వాగతం పలికారు. స్వాగత వేదికపై ముఖ్య అతిథిగా కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఘటాలకు ఘన స్వాగతం పలుకుతూ హారతులు పూజలు చేస్తూ స్వాగతం పలికారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పాతబస్తీ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘటాల ఊరేగింపు కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ గాజులు అంజయ్యతో పాటు మాజీ అధ్యక్షుడు రాకేష్ తివారి బంగారు మైసమ్మ దేవాలయం చైర్మెన్ మధుసూదన్ యాదవ్, బెల మహేశ్వరి ముత్యాలమ్మ దేవాలయం చైర్మెన్ సదానంద యాదవ్, లాల్ దర్వాజా సింహ వాహిని అమ్మవారి దేవాలయం చైర్మెన్ చినబోయిన రాజేందర్ యాదవ్, పారసాని వెంకటేష్, తల్వార్ టిల్లు, రాజు యాదవ్ పాల్గొన్నారు.

సిటీలో బికనెర్వాలా 200వ అవుట్‌లెట్ ప్రారంభం



నవతెలంగాణ-బంజారా హిల్స్

భారత్ పాటు యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా, యూరప్‌లలో మరో 50కి పైగా అవుట్‌లెట్‌లకు ప్రణాళికలు రూపొందిస్తున్నమని డైరెక్టర్ అగర్వాల్ తెలిపారు. ఆదివారం తెలంగాణ హైదరాబాద్ నగరంలో రాజేంద్రనగర్లో 7 వ స్టోర్,దేశంలో 200వ అవుట్‌లెట్ బికనెర్వాలా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ చేతన్ అగర్వాల్ మాట్లాడుతూ..ఈ విస్తరణ మన సంస్కృతి వారసత్వానికి అనుగుణంగా ఉంటూనే మా కస్టమర్లకు అద్భుతమైన రుచులను అందించాలనే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు.భారత్ తో పాటు విదేశాలలో కూడా నూతన అవుట్‌లెట్ల ఆవిష్కరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. కంపెనీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 50ం అవుట్‌లెట్‌లను జోడించడానికి యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియాతో పాటు యూరప్‌లలో బ్రాండ్‌ను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సగటున, బికనెర్వాలా రెస్టారెంట్‌లు ఒక నెలలో కోటికి పైగా ఫుట్‌ఫాల్‌ను అందుకుంటుందనీ తెలిపారు. హైదరాబాద్‌లోని బికనెర్వాలా డైరెక్టర్ నవీన్ మాట్లాడుతూ...భారత్, అమెరికా, కెనడా, యుఏఈ, ఖతార్, న్యూజిలాండ్, సింగపూర్‌లో 200ం ఔట్‌లెట్‌లు విజయవంతంగా నడుస్తున్న ఔట్‌లెట్‌లతో బికనెర్వాలా భారతదేశపు అత్యంత ప్రజాదరణ పొందిన సాంప్రదాయ భారతీయ స్వీట్స్, స్నాక్స్ తదితర పాన్-ఇండియన్ వంటకాలుకు వేదికగా మారిందని పేర్కొన్నారు.

ఖైరతాబాద్ వంతెనపై రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి..



నవతెలంగాణ-బంజారా హిల్స్

అమీర్పేట్ జువెలరీ షాప్‌లో పనిచేసే రాజు 18, నితీష్ అనే యువకులు బంజారాహిల్స్ మీదుగా ద్విచక్ర వాహనంపై ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ పై నెక్లెస్ రోడ్డు వైపు వెళ్తుండగా ఆకాలంగా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ జలమయమై ఉన్నాయి. కొంత ఆలస్యమైనా మెల్లగా వెళ్లాలనుకునే వారు చాలా తక్కువ ప్రమాదానికి కారణం యువకులు వగంగా వెళ్లడం వాహనం అదుపు తప్పడంతో ఢీకొని రాజు అనే యువకుడు మృతి చదగా నితీష్కి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కాగా ఇద్దరు యువకులు యూపీకి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఉద్యోగాల కోటా రద్దు

- బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు తీర్పు

ఢాకా : ఇటీవల దేశవ్యాప్తంగా భారీ అల్లర్లకు దారి తీసిన ప్రభుత్వ ఉద్యోగాల్లో అనేక కోటాలను బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు ఆదివారం రద్దు చేసింది. ఒక హైకోర్టు కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ.. ప్రభుత్వ ఉద్యోగాల్లో 93 శాతం ఉద్యోగాలు మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థులకు అందుబాటులో ఉంచాలని సుప్రీంకోర్టు అప్పీలేట్ డివిజన్ ఆదేశించింది. ఈ విషయాన్ని బంగ్లాదేశ్ అటార్నీ జనరల్ ఎ.ఎం. అమీన్ ఉద్దీన్ మీడియాకు వెల్లడించారు. ఆదివారం తీర్పుతో దేశంలో సాధారణ పరిస్థితులు మళ్లీ నెలకుంటాయని, దురుద్దేశాలు ఉన్న కొంత మంది వ్యక్తులు అమాయక ప్రజల్ని ప్రేరేపించడం మానేస్తారని ఆశిస్తున్నట్టు అమీన్ ఉద్దీన్ తెలిపారు. బంగ్లాదేశ్‌లో కొన్ని రోజులుగా జరుగుతున్న హింసాకాండలో తాము భాగం కాదని విద్యార్థులు స్పష్టం చేసినట్టు ఆయన వెల్లడించారు. హింసాకాండ వెనుక ఉన్న నిందితులను కనుగొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనున్నట్టు చెప్పారు. పాకిస్తాన్ నుంచి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాల ఉద్యోగ కోటాను 5 శాతానికి తగ్గించాలని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశించినట్టు అటార్నీ జనరల్ తెలిపారు. మిగిలిన రెండు శాతం కోటాలు ఇప్పటికీ వెనుకబడిన తరగతులు, వికలాంగులకు ఉన్నాయని చెప్పారు. ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు సుప్రీంకోర్టు ఈ తీర్పు వెలువరించింది. ఇక నుంచి ప్రభుత్వ ఉద్యోగాల్లో 93 శాతం రిక్రూట్‌మెంట్‌లు మెరిట్ ఆధారంగానే జరగాలని ఆదేశించిన సుప్రీంకోర్టు. మిగిలిన ఏడు శాతం కోటాలో రిజర్వేషన్లకు అనుమతించింది. దీనికి సంబంధించి వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని కూడా సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. విచారణ సమయంలో విద్యార్థుల తరపున మాట్లాడేందుకు ఐదుగురు న్యాయవాదులకు కోర్టు అనుమతించింది. సుప్రీంకోర్టు విచారణలో పాల్గొన్న తొమ్మిది మంది న్యాయవాదులలో ఎనిమిది మంది దిగువ కోర్టు ఉత్తర్వులను రద్దు చేయడాన్ని సమర్థించారు. ఆదివారం ఉదయం 10:30 గంటలకు ప్రధాన న్యాయమూర్తి ఒబైదుల్ హసన్ నేతృత్వంలోని బెంచ్ విచారణ ప్రారంభించింది. హైకోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరుతూ అటార్నీ జనరల్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో అమలవుతున్న కోటాలను ప్రధానమంత్రి షేక్ హసీనా ప్రభుత్వం 2018లో రద్దు చేసింది. అయితే ఒక హైకోర్టు వీటిని గత నెలలో పునరుద్ధరించింది. మొత్తం కోటాలను 56 శాతంగా నిర్ణయించింది. ఈ తీర్పు దేశంలో అల్లర్లకు దారితీసింది. ఈ అల్లర్లలో 114 మంది మృతి చెందారు.

'పెద్దవాగు' నిర్వాసితులకు పరిహారం అందిస్తాం

ప్రాజెక్ట్ పునర్నిర్మాణానికి కృషి

- ఏపీ మంత్రులతో సంప్రదించి నిధులు తెస్తాం
- వరదలో చిక్కుకున్న వారిని కాపాడిన అధికారులకు అభినందనలు : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నవతెలంగాణ-అశ్వారావుపేట

గుమ్మడివల్లి సమీపంలోని పెద్దవాగు ప్రాజెక్టుకు గండి పడి పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. రైతులు పంటలు కోల్పోయారు. చాలా మంది పాక్షికంగా, పూర్తిగా ఇండ్లు నష్టపోయి నిర్వాసితులయ్యారు. పశువులు, జీవాలు మృత్యువాత పడ్డాయి, ఎవరెవరు ఏమేమి నష్టపోయారో, ఎంతెంత నష్టపోయారో స్థానిక అధికారులు నివేదిక ఇచ్చిన వెంటనే సీఎంతో మాట్లాడి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఇటీవల కురిసిన ఎడతెరిపిలేని వానలతో సామర్థ్యం మించి వరద నీరు చేరడంతో గండిపడ్డ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్ట్‌ను ఆయన ఆదివారం పరిశీలించారు. మార్గం మధ్యలో గుమ్మడివల్లిలోని నిర్వాసితులను, విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన చాపర్ల మురళీ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పెద్దవాగు ప్రాజెక్ట్ అతిథి గృహం ప్రాంగణంలోని మహిళా డిగ్రీ



కళాశాల భోజనశాలలో ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష అనంతరం విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. తాను మంత్రి కాకముందు రెండు వేల ఎకరాలు మాత్రమే సాగు అయ్యే ఈ ప్రాజెక్టును కాలువలు పెంచి, నీటి నిల్వలు పెంచడం ద్వారా పదహారు వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెంచామన్నారు. 1989లో మొదటిసారిగా ఈ ప్రాజెక్టుకు గండి పడిందని గుర్తు చేశారు. అధిక వానలు, సామర్థ్యం మించి వరదలు వచ్చినప్పటికీ అధికారుల అలసత్వమే నేడు గండి పడి చుక్క నీరు లేని పరిస్థితి వచ్చిందన్నారు. భవిష్యత్‌లో ఇంతకంటే అధికంగా వరద నీరు చేరినా ఎటువంటి ప్రమాదం లేని రీతిలో రీ డిజైన్ చేసి తిరిగి ఈ ప్రాజెక్ట్‌ను పునరుద్దరణ చేయిస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుతో భౌగోళికంగా ప్రాజెక్ట్‌తో పాటు 20 శాతం సాగు విస్తీర్ణం మాత్రమే తెలంగాణలో, మిగతా 80 శాతం విస్తీర్ణం ఆంధ్రాలోకి వెళ్ళిందని, దాంతో తెలంగాణ-ఆంధ్ర ఉమ్మడి ప్రాజెక్ట్ అయిందని ఈ కారణంగా అక్కడి ప్రభుత్వంతో చర్చించి, నిధులు రాబట్టి ప్రాజెక్ట్‌ను ఉనికిలోకి తీసుకుని రావడానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ప్రాజెక్టుకు గండిపడి వరద ముంపునకు గురైన గుమ్మడవల్లి, కొత్తూరు, అనంతారం గ్రామాల నిర్వాసిత కుటుంబాలకు తక్షణమే నిత్యావసర సరుకులు అందించి ఆదుకుంటామని అన్నారు. కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీఓ రాహుల్.. వరదలో చిక్కుకున్న కూలీలు, రైతులను రక్షించిన తీరు, తీసుకున్న చొరవ అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. వరదలో పలువురు చిక్కుకున్నారు అనే సమాచారం తనకు అందగానే ఆంధ్రా అధికారులతో మాట్లాడి ఎయిర్ లిఫ్టింగ్‌కు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించామని, అందుకనుగుణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాణనష్టం జరగకుండా చూసినందుకు వారికి అభినందనలు తెలిపారు. మంత్రి వెంట ఆయిల్‌ఫెడ్ బోర్డ్ మెంబర్ ఆలపాటి రామచంద్రప్రసాద్, నారాయణపురం పీఏసీఎస్ అధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ నిర్మల పుల్లారావు, మొగళ్ళపు చెన్నకేశవ రావు, బండి భాస్కర్, జ్యేష్ట సత్యనారాయణ, దొడ్డా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

బ్యాటరీ కంపెనీలో దొంగలు హల్‌చల్

- కత్తితో బెదిరింపు
- రూ.50 లక్షలు అపహరణ



నవతెలంగాణ-రాజేంద్రనగర్

పాత బ్యాటరీ కంపెనీలో దొంగలు హల్‌చల్ చేశారు. కత్తితో బెదిరించి రూ.50 లక్షలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను డీసీపీ శ్రీనివాస్ మీడియాకు ఆదివారం వెల్లడించారు. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలోని ఒక పాత బ్యాటరీ కంపెనీని రాజస్థాన్‌కు చెందిన ఓ వ్యక్తి నడిపిస్తున్నారు. వ్యాపార లావాదేవీల్లో భాగంగా ఈ నెల 19 న రూ.21లక్షలు, 20 న రూ.29 లక్షలు వచ్చాయి. ఈ మొత్తం రూ.50లక్షల సొమ్మును కంపెనీలోని బీరువాలో భద్రపరిచి యజమాని ఇంటికి వెళ్లారు. శనివారం అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో కంపెనీ గేటు దూకి లోపలికి వచ్చిన దొంగలు అందులో పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులను కత్తితో బెదిరించి బీరువాలో ఉన్న రూ.50 లక్షలు ఎత్తుకెళ్లారు. వెంటనే కార్మికులు యజమానికి సమాచారం అందించారు. యజమాని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. అయితే తెలిసిన వ్యక్తులే ఈ దొంగతనానికి పాల్పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని.. జన్ ఔషధ్ కేంద్రంలో తనిఖీ

- నిషేధిత డ్రగ్స్ సీజ్



నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని జనరిక్ మందుల షాప్‌లో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఆదివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మెడికల్ షాప్‌లో నిషేధిత డ్రగ్స్ గుర్తించిన అధికారులు ఆ మందులను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ గోవింద్ తెలిపిన వివరాలు ప్రకారం.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లోని 10వ నంబర్ ప్లాట్ ఫారం వద్ద జన్ ఔషద్ కేంద్రంలో 2018లో ప్రభుత్వం నిషేధించిన ఆఫ్లాక్సాసిన్, ఆర్నిడజోల్ సస్పెన్షన్ వంటి మందులు ఉన్నట్టు గుర్తించి వాటిని సీజ్ చేశారు. షాపు నిర్వాహకులు రోహన్(25)ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి వివరాలను కోర్టుకు అందజేసినట్టు వెల్లడించారు. ఈ మందులను మహారాష్ట్రలోని థానేలో లోక్-బేటా ఫార్మాస్యూటికల్స్ కంపెనీ తయారు చేసి సరఫరా చేస్తుందని, ఈ మందులు రోగుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని తెలిపారు. 2018 సెప్టెంబరు 7న ఈ మందులను కేంద్ర ప్రభుత్వం నిషేదించిందని గుర్తు చేశారు. ఈ తనిఖీల్లో మలక్‌పేట్ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ అనిల్, ముషీరాబాద్ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ రేణుక, బేగంపేట్ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ సురేంద్రనాథ్ ఉన్నారు.

'బిగ్ బాస్ OTT సీజన్ 3లో ప్రముఖ యూట్యూబర్ అర్మాన్ మాలిక్



నవతెలంగాణ-హైదరాబాద్: సోషల్ మీడియా సెలబ్రిటీ అర్మాన్ మాలిక్ ప్రస్తుతం అనిల్ కపూర్ హోస్ట్ చేస్తున్న బిగ్‌బాసాట్ 3లో పాల్గొంటున్నారు. మిస్టర్ షఫీ సామి ఫిట్‌నెస్‌పై పోస్టర్‌ను విడుదల చేసి మాలిక్ కుటుంబానికి ఎక్కువ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సెషన్‌లో మిస్టర్ మాలిక్‌ను గెలిపించేందుకు వీలైనంత ఎక్కువ ఓటు వేయాలని భారతదేశ ప్రజలకు, ముఖ్యంగా హైదరాబాద్ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఫార్ములా ఈ సీజన్ 10 రేసులో పాస్కల్ వెర్లిన్ విజయం

నవతెలంగాణ-హైదరాబాద్: ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్ జూలై 21 ఆదివారం చివరి రేసుకు చేరుకోవడంతో, ట్యాగ్ హ్యూయర్ పోర్స్చే యొక్క పాస్కల్ వెర్లీన్ ఈ సీజన్‌లో తన మూడవ విజయాన్ని సాధించారు. అతన్ని డ్రైవర్స్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో అగ్రస్థానానికి చేర్చాడు. రెండవ స్థానంలో నిలిచిన జాగ్వార్ టీసీఎస్ రేసింగ్‌కు చెందిన మిచ్ ఎవాన్స్‌తో గట్టి పోరులో పాల్గొన్న జర్మన్ డ్రైవర్ అద్భుతమైన ప్రదర్శనను ప్రదర్శించాడు. జాగ్వార్ టీసీఎస్ రేసింగ్ నిక్ కాసిడీ, 17వ స్థానంలో ప్రారంభించి, రెండు అటాక్ మోడ్ యాక్టివేషన్‌ను కోల్పోయినప్పటికీ, డ్రైవర్స్ టైటిల్ రేసులో కీలకమైన పాయింట్లను సంపాదించి, ఏడవ స్థానంలో నిలిచారు. ఛాంపియన్‌షిప్ ఆశావహులు జీన్-ఎరిక్ వెర్గ్నే, ఆలివర్ రోలాండ్ (నిస్సాన్), ఆంటోనియో ఫెలిక్స్ డా కోస్టా (ట్యాగ్ హ్యూయర్ పోర్స్చే) రేసు సంఘటనల కారణంగా స్కోర్ చేయలేకపోయారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నందున నాణ్యమైన విద్య అందుతుందని, అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు రావాలని వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) తెలిపారు. ఆదివారం జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఇతర నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి విస్తృతంగా పర్యటిం చారు. ఇందులో భాగంగా పలు గ్రామాల ప్రజల ఆహ్వానం మేరకు గతంలో వరదలకు కొట్టుకుపోయిన జనగామ మండలం



చీటకోడూర్ వాగుపై నిర్మించిన లో-లెవల్ కల్వర్టును పరిశీలించారు. వాగుపై బ్రిడ్జి నిర్మాణం ఆవశ్యకత ఎంతో ఉందని ప్రజలు ఆయనకు విన్నవించారు. అనంతరం చౌడారం గ్రామానికి చేరుకొని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేశారు. గ్రామస్తుల కోరిక మేరకు పాఠశాలలో ఇటీవల మంజూరు చేసిన దాదాపు రూ. లక్ష బెంచీలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు ఎప్పుడు ఎలాంటి అవసరం ఉన్నా ప్రభుత్వంతో పాటు తన నుంచీ అవసరమైన మేరకు సహాయం అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని, పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు పాటుపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు శివరాజ్ యాదవ్, జనగామ పీఏసీఎస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, బ్రిడ్జి సాధన కమిటీ కన్వీనర్ వ్యాసారం కరుణాకర్, తీన్మార్ మల్లన్న టీం మౌనిక, ఇతర సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇండియన్ ఆయిల్ రేసింగ్ ఫ్యూయల్ 'స్టార్మ్-ఎక్స్' ఆవిష్కరణ

నవతెలంగాణ-హైదరాబాద్: ఇండియన్ నేషనల్ కార్ రేసింగ్ ఛాంపియన్‌షిప్ సందర్భంగా మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో రేసింగ్ కార్ల కోసం ఇండియన్ ఆయిల్ రూపొందించిన హై ఆక్టేన్ రేసింగ్ ఫ్యూయల్ స్టార్మ్ ఎక్స్ ను ఆవిష్కరించింది. ఇండియన్ ఆయిల్, మద్రాస్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్ ఈ మేరకు ఒప్పందం చేసుకున్నాయి. స్టార్మ్ ఎక్స్ ను అధికారికంగా ప్రారంభించి బ్రాండ్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ డైరెక్టర్ (మార్కెటింగ్) వీ సతీష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో మోటార్ స్పోర్ట్స్‌లో విప్లవాత్మక మార్పులకు ఇది నాంది అన్నారు. వినియోగదారుల విభిన్న అవసరాలను తీర్చడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అధిక నాణ్యత ఇంధనాలు, లూబ్రికెంట్‌లను అందించడంలో ముందంజలో ఉన్నామని తెలిపారు. మొదటి 100 ఆక్టేన్ ఇంధనం, ఎక్స్‌పీ100, ఎక్స్‌ట్రాగ్రీన్ డీజిల్‌ను ప్రవేశపెట్టామన్నారు. మా పోర్ట్‌ఫోలియోలో ఫ్లెక్స్ ఇంధన వాహనాల కోసం ఇథనాల్ 100, స్థిర ఇంధన ఆర్థిక వ్యవస్థ, తగ్గిన CO2 ఉద్గారాలతో గ్రీన్ లూబ్రికెంట్లు కూడా ఉన్నాయన్నారు.

విద్యకు అధిక శాతం నిధులు కేటాయించాలి

- ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యకు అధిక శాతం నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర బడ్జెట్ లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులివ్వాలని కోరారు. తెలంగాణ విభజన హామీల ప్రకారం ప్రతి జిల్లాకు ఒక నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయంతో పాటు ఐఐటీ, ఐఐఎం లాంటి విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పదేండ్లుగా మోడీ సర్కార్ , రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ సర్కార్ విద్యను నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు.

బ్రజ్ మండల్ యాత్ర నేపథ్యంలో..

- నుహ్‌లో 24 గంటల పాటు ఇంటర్నెట్, బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం

చండీగఢ్ : బ్రజ్ మండల్ జలాభిషేక్ యాత్ర నేపథ్యంలో నుహ్‌లో 24 గంటల పాటు మొబైల్ ఇంటర్నెట్, బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం విధిస్తూ హర్యానా ప్రభుత్వం ఆదివారం నిర్ణయం తీసుకుంది. దీంతో ఆదివారం సాయత్రం ఆరు గంటల నుంచి 24 గంటల పాటు ఈ సేవలు నిలిచిపోనున్నాయి.

మణిపూర్‌లో రాక్షసత్వం

- వ్యక్తి కాల్చివేత



ఇంఫాల్ : మణిపూర్‌లోని ఇంఫాల్ తూర్పు జిల్లాలో ఒక వ్యక్తిని కాల్చిచంపారు.లామ్‌లైన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టెక్చామ్ శనివారం ఈ హత్య జరిగినట్టు పోలీసులు ఆదివారం వెల్లడించారు. మృతుడ్ని ఆర్‌కె ఫృతిబి సింగ్‌గా గుర్తించారు. కళ్లకు గంతలు కట్టి, చేతులు వెనుకకు కట్టి, అతి సమీపం నుంచి కాల్చిచంపారు. కాగా, ఈ హత్యకు తామే బాధ్యులమని నిషేధ కెసిపి (ప్రోగ్రెసివ్) సంస్థ ప్రకటించింది. మాజీ ఉగ్రవాదైన సింగ్ భద్రతా సిబ్బంది కోసం గూఢాచర్యం చేస్తున్నాడని ఆరోపించింది. కాగా, మరోవైపు కెసిపి(తైబంగన్‌బా)కు చెందిన ఒక ఉగ్రవాదిని కక్చింగ్ జిల్లాలోని తేజ్‌పూర్ ముఖ లైకెలో అరెస్టు చేసినట్టు పోలీసులు ఆదివారం తెలిపారు. 33 ఏండ్ల నింగ్‌థౌజం దోపిడీ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు పోలీసులు చెప్పారు.

దేశానికి బీజేపీ ప్రమాదకారి

- ఐక్యపోరాటాలు చేయాలి : ఆప్ ఎమ్మెల్యే దిలీప్ పాండే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశానికి బీజేపీ ప్రమాదకరమని, ఆ పార్టీ నేతత్వంలోని కేంద్ర సర్కారుపై బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలు ఐక్యంగా పోరాడాలని ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ ప్రభుత్వ విప్, తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి దిలీప్ పాండే పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీని తిరస్కరించి ఇతర పార్టీల ప్రభుత్వాలను ప్రజలు ఎన్నుకుంటే వాటిని సజావుగా పాలించకుండా బీజేపీ అడ్డంకులు సృష్టిస్తున్నదని తెలిపారు. ఢిల్లీకి హర్యానా నుంచి తాగునీరు రాకుండా ఇబ్బందులు పెడుతున్నదన్నారు. స్కాం ఆరోపణలు వచ్చినా ఈడీ, సీబీఐ బీజేపీపై విచారణ జరపడం లేదని విమర్శించారు. కేజ్రీవాల్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక జైల్లో బంధించారని దుయ్యబట్టారు. ఆయనను బంధించారు కానీ ఆయన ఆలోచనలను బంధించలేరని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పార్టీని నిర్మాణాత్మకంగా బలోపేతం చేయనున్నట్టు వెల్లడించారు.

కేజ్రీవాల్‌ను చంపేందుకు కుట్ర

కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ జైల్లోనే ఆప్ అధినేత కేజ్రీవాల్‌ను చంపేందుకు ప్రయత్నిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. ఫెడరల్ కాస్ట్రోను శత్రువులు చంపేందుకు ఏ విధంగా ప్రయత్నించారో అలాంటి ప్రయత్నాలు బీజేపీ సర్కార్ చేస్తున్నదని విమర్శించారు. ఆరోగ్యం క్షీణిస్తున్నా వేధింపులు ఆపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు అడ్వకేట్ డాక్టర్ సాలోమోన్ రాజ్, అన్సారీ, మాజీద్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ, ప్రధాన కార్యదర్శి యమున తదితరులు పాల్గొన్నారు.

మార్చి నాటికి బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు పూర్తి

- ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల పూర్తికి రూ.2,200 కోట్లు మంజూరు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి


వచ్చే మార్చి నాటికి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేస్తామనిరోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల పూర్తికి ముఖ్యమంత్రితో మాట్లాడి రూ.2,200 కోట్లు మంజూరు చేయించడమే కాకుండా, నిదుల విడుదలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రీన్‌ఛానల్‌లో నిధులు ఏర్పాటు చేశామని చెప్పారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం గోపాలాయపల్లి శ్రీవారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆలయ చైర్మెన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'శ్రీ సుదర్శన యాగ సహిత రుద్రయాగంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వారిజాల శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో రూ.2 కోట్లతో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు సీఎంతో మాట్లాడి త్వరలోనే వాటిని మంజూరు చేస్తామని వెల్లడించారు. చెర్వుగట్టులో కాటేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా శ్రీ వారిజాల శ్రీ వేణుగోపాలస్వామి గుడిపైకి వచ్చే రహదారిని ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా రెన్యువల్ చేయిస్తానని తెలిపారు. 32 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణ మాఫీ చేస్తున్నామన్నారు. హైదరాబాద్-విజయవాడ ఆరు లైన్ల జాతీయ రహదారికి కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ అంగీకరించారని, వచ్చే నెలలో ఈ రహదారి పనులకు టెండర్లు పిలువనున్నట్టు తెలిపారు. జీఎంఆర్ సంస్థ టెండర్లు రద్దు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి టెంపుల్ చైర్మెన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, దేవాదాయశాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మహేంద్రకుమార్, తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, డీఎస్పీ శివరాంరెడ్డి, మాజీ స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్లోబల్ టెక్ మెల్ట్ డౌన్ నుంచి

చైనా, రష్యాలు బయటపడ్డ విదంబెట్టిదనిన...!

నెల్లూరు నరసింహారావు

ప్రపంచ గమనం



ప్రపంచంలోని అనేక దేశాలవలే కాకుండా చైనా, రష్యా శుక్రవారం సంభవించిన మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ పతనం ప్రభావం నుంచి బయటపడ్డాయి. బీజింగ్ ద్వారా ఎదురయ్యే సైబర్-సెక్యూరిటీ ముప్పు గురించి గతంలో గళం విప్పిన ఒక అమెరికన్ సంస్థ నుంచి చాలా తక్కువ సంస్థలు సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేశాయి. అంతేకాకుండా చైనా ఇతర ప్రపంచ దేశాలవలె మైక్రోసాఫ్ట్‌పై ఆధారపడటం లేదు. అలీబాబా, టెన్సెంట్, హువావే వంటి దేశీయ కంపెనీలు క్లౌడ్ ప్రొవైడర్లలో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి.

అలాగే రష్యాలో కూడా గ్లోబల్ విండోస్ 10 అంతరాయంతో టెక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రభావితం కాలేదని రష్యన్ డిజిటల్ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్స్, మాస్ మీడియా మంత్రిత్వ శాఖ తెలిపింది. క్లిష్టమైన సాఫ్ట్‌వేర్ పరంగా స్వయం సమద్ధిని సాధించిన ప్రాముఖ్యతను ఈ సంక్షోభం వివరిస్తుందని మంత్రిత్వ శాఖ నొక్కి చెప్పింది. వెబ్/క్లౌడ్ ఆధారిత క్లౌడ్ స్ట్రైక్ యాంటీవైరస్ ప్లాట్‌ఫారమ్‌కు చెందిన ఈ మధ్యకాలంలోని అప్‌డేట్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న విండోస్ 10 వినియోగదారులు విమానాశ్రయాలు, బ్యాంకులు, ప్రసార సాధనాలతో సహా శుక్రవారంనాడు తీవ్రమైన వైఫల్యాలను చవిచూశాయి. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్, ఇండియా, జర్మనీ, స్పెయిన్, అమెరికాతో సహా అనేక ఇతర దేశాలలో సమస్యలు తలెత్తాయి.

కాబట్టి చైనాలో ఏర్పడిన అంతరాయాలు ప్రధానంగా విదేశీ సంస్థలలో సంభవించాయి. ఉదాహరణకు చైనీస్ సోషల్ మీడియా సైట్‌లలో కొంతమంది వినియోగదారులు చైనీస్ నగరాల్లోని షెరటాన్, మారియట్, హయాట్ వంటి అంతర్జాతీయ చైన్ హోటళ్లను తనిఖీ చేయలేకపోతున్నారని ఫిర్యాదు చేశారు. ఇటీవలి కాలంలో ప్రభుత్వ సంస్థలు, వ్యాపారాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆపరేటర్లు విదేశీ ఐటీ సిస్టమ్‌లను దేశీయ ఐటీతో భర్తీ చేస్తున్నారు. కొంతమంది విశ్లేషకులు ఈ సమాంతర నెట్‌వర్క్‌ని "స్ప్లింటర్‌నెట్" అని పిలుస్తున్నారు. "విదేశీ సాంకేతిక కార్యకలాపాలలో చైనా వ్యూహాత్మక నిర్వహణకు ఇది నిదర్శనం" అని సింగపూర్‌లోని సైబర్ సెక్యూరిటీ నిపుణుడు జోష్ కెన్నెడీ వైట్ చెప్పాడు. క్రిమియాను రష్యా కైవసం చేసుకున్న తర్వాత పాశ్చాత్య దేశాలు మాస్కోపై ఆంక్షలను విధించడంతో 2014లోనే విదేశీ సాంకేతికతలు, వస్తువులపై దేశం ఆధారపడటాన్ని తగ్గించాలని రష్యా ప్రభుత్వం నిర్ణయించింది. ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత మరిన్ని ఆంక్షలు విధించడంతో రష్యా ఈ ప్రయత్నాలను రెట్టింపు చేసింది. అయితే చైనా మైక్రోసాఫ్ట్‌ను మరోవిధంగా ఉపయోగించుకోవటం ద్వారా ఈ సంక్షోభం తనకు చేరకుండా చేసేకోగలిగింది. చైనాలో మైక్రోసాఫ్ట్ 21వ యూనెట్ అనే చైనీస్ కంపెనీ ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ చైనీస్ కంపెనీ మైక్రోసాఫ్ట్ సేవలను దాని ప్రపంచ మౌలిక సదుపాయాలతో సంబంధం లేకుండా స్వతంత్రంగా నిర్వహిస్తుంది. ఇటువంటి స్వతంత్ర నిర్వహణ చైనాలోని బ్యాంకింగ్, విమానయానం వంటి ముఖ్యమైన సేవలను అంతర్జాతీయ అంతరాయాల నుంచి కాపాడుతుంది.

ఇది చైనా జాతీయ భద్రతను విదేశీ వ్యవస్థలపై ఆధారపడకుండా చూస్తుంది.

ఇది కొన్ని పాశ్చాత్య దేశాలు 2019లో చైనీస్ టెక్ ఫర్మ్ హువాయ్ సాంకేతికతను నిషేధించిన విధంగా, 2023లో ప్రభుత్వ పరికరాల్లో చైనీస్ యాజమాన్యంలోని టిక్‌టాక్‌ను ఉపయోగించడాన్ని నిషేధించే బ్రిటీష్ చర్యను పోలి ఉంది. అప్పటి నుంచి అమెరికా చైనాకు అధునాతన సెమీకండక్టర్ చిప్ టెక్ అమ్మకాలను నిషేధించడానికి తన కూటమి దేశాలతో ఒక సమిష్టి ప్రయత్నాన్ని ప్రారంభించింది. అలాగే చైనీస్ టెక్నాలజీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టకుండా అమెరికన్ కంపెనీలను ఆపే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. జాతీయ భద్రత దష్ట్యా ఈ ఆంక్షలన్నీ విధించినట్లు అమెరికా ప్రభుత్వం చెబుతోంది. ఇక్కడ వాదన ఏమిటంటే గ్లోబల్ టెక్నాలజీని ఎవరు ఉపయోగించాలి, ఎలా ఉపయోగించాలి అనే నిబంధనలను అమెరికా నిర్దేశించడానికి ప్రయత్నిస్తుంది. అయినప్పటికీ దాని స్వంత ప్రముఖ కంపెనీల్లో ఒకటి అయిన మైక్రోసాఫ్ట్ తగినంత శ్రద్ధ చూపకపోవడం వల్ల అది ప్రపంచానికి అందిస్తున్న సేవలలో తీవ్రమైన అంతరాయం ఏర్పడింది.

మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్‌లో ఏర్పడిన అంతరాయం కారణంగా ప్రపంచవ్యాప్తంగా 1,000 కంటే ఎక్కువ విమానాలు రద్దు చేయబడ్డాయని, ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఏవియేషన్ అనలిటిక్స్ సంస్థ సిరియమ్‌ను ఉటంకిస్తూ బీబీసీ పేర్కొంది. అమెరికాలో డెల్టా, యునైటెడ్, అమెరికన్ ఎయిర్‌లైన్స్‌తో సహా అనేక ప్రధాన విమానయాన సంస్థలు తమతమ విమానాలను నిలిపివేశాయని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) ప్రకటించింది. ఐరిష్ క్యారియర్ ర్యాన్‌ఎయిర్, అలాగే టర్కిష్ ఎయిర్‌లైన్స్ టికెటింగ్, చెక్-ఇన్, రిజర్వేషన్ ప్రాసెస్‌లలో సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలిపాయి. ఈ భారీ లోపం బ్రిటన్‌లోని స్కైన్యూస్‌తో సహా అనేక మీడియా సంస్థల ప్రసారాలను కూడా నిర్వీర్యం చేసింది. అలాగే ఆస్ట్రేలియాకు చెందిన ఏబీసీ, ఎస్బీఎస్, ఛానల్ 7, ఛానెల్ 9, న్యూస్ కార్ప్ ఆస్ట్రేలియా తమతమ ప్రసారాలను కొనసాగించలేకపోయాయి.

పరిస్థితి ఇలా కొనసాగుతుండగా "సమస్య గుర్తించబడింది, వేరుచేయబడింది, పరిష్కారం అమలు చేయబడింది" అని టెక్సాస్‌కు చెందిన సైబర్‌సెక్యూరిటీ సంస్థ క్రౌడ్‌స్ట్రైక్ సీఈఓ జార్జ్ కర్ట్జ్ చెప్పాడు. అంతరాయాన్ని పరిష్కరించడానికి "ఉపశమన చర్యలను కొనసాగుతున్నాయి" అని వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్ వంటి ప్రముఖ ఉత్పత్తుల శ్రేణిని కలిగివున్న మైక్రోసాఫ్ట్ 365 పేర్కొంది.ఏ దేశానికైనా తనదైన స్వతంత్ర సాఫ్ట్‌వేర్ వ్యవస్థ ఆవశ్యకత ఉంటుందని ఇలా ఈ అనుభవం చెప్పకనే చెబుతోంది.